# భద్రాద్రి రామయ్య సేవలో కలెక్టర్ అనుదీప్



16లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

సోమవారం 17, జులై 2023 16 పేజీలు



సీతమ్మసాగర్ ముందుకు పోయేదెప్పుడు

పర్యావరణ అనుమతుల కోసం నిరీక్షణ

ఎన్‌జిటి ఇంజంక్షన్ ఆర్డర్‌తో ప్రతిష్టంభన

అంతర్రాష్ట్ర సమస్యలుంటాయంటున్న ట్రిబ్యునల్

# వ్యయమెక్కువ.. ప్రయోజనం.. తక్కువ?



**అశ్వారావుపేట-ప్రభాతవార్త :** తెలంగాణా ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక సీతమ్మసాగర్ బహుళార్ధసాధక రిజర్వాయర్ నిర్మాణప్రగతికి పర్యావరణ అనుమతులు ఆటంకం కలిగిస్తున్నాయి. సీతారామాలిఫ్ట్ఇరిగేషన్ మెగా ప్రాజెక్ట్‌లో ఈ బ్యారేజ్ ప్రధానమైంది. దుమ్ముగూడెం వద్ద గోదావరి నదిలో నీటిని డ్రా చేసేది ఇక్కడి అమ్మగారిపల్లె అనే గ్రామం నుంచే. ముందుగా ఇక్కడ 36.57 టిఎంసిల నీటి నిల్వతో భారీ రిజర్వాయర్‌ని నిర్మించి, దీనిద్వారా కొంత గ్రావిటీతోను.,మరికొన్ని చోట్ల పంప్‌హౌస్‌ల్లోని ఎలక్ట్రిక్ మోటార్ల సాయంతోనూ, ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 6.74 లక్షల ఎకరాలకు సాగునీరు పారించడం ప్రధాన లక్ష్యం. దీంతోపాటే 280 మెగావాట్ల హైడల్‌పవర్ జనరేషన్ కోసం కూడా దీన్ని డిజైన్ చేశారు. ఇందుకు మరో రూ.600కోట్లు. అనుకున్నది అనుకున్నట్లు జరిగితే ఇదొక మణిహారమే అవుతుంది. కానీ దీన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి చాలా సమస్యలు చుట్టుముడుతున్నాయి. కేంద్ర పర్యావరణ-అటవీశాఖ-విద్యుత్ అథారిటీల అనుమతులు నేటికీ పెండింగ్‌లో ఉండటం., కొందరు పౌరులు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసుల దరిమిలా ఇంజంక్షన్ ఆర్డర్లు జారీ అవడంతో బ్రేకులు పడ్డాయి.

2 లో..



# పడకేసిన.. పారిశుద్ధ్యం

**భద్రాచలం, ప్రభాతవార్త :** గత 11 రోజుల నుండి భద్రాచలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం మొదలుకొని పట్టణం పురవీధులు మొత్తం పారిశుద్ధ్యం నిర్వహణ లేక దుర్వాసన వెదజల్లుతుంది. ఎటు చూసినా చెత్తకుప్పలతోను, కుక్కలు, పందులు, దోమలు, ఈగల స్వైర విహారంతో రోడ్డు మీద అడుగు పెట్టాలంటే భయానక పరిస్థితి కలుగుతుంది.

2 లో..



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య కార్మికులు కనీస వేతన చట్టం అమలు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జీవో నెంబర్ 60ను అమలు చేయాలనే వివిధ డిమాండ్‌లతో రాష్ట్ర వ్యాప్త సమ్మెకు జూలై 6వ తారీఖు నుండి వెళ్ళిన విషయం విధితమే. ఇట్టి సమ్మెకు పూనుకునే దశలో భద్రాచలం గ్రామపంచాయతీ



కంపు కొడుతున్న భద్రాద్రి

చెత్తతో ప్రజల సహజీవనం

వీధుల్లో పందుల స్వైరవిహారం

జనావాసాల్లోకి క్రిమికీటకాలు

గత 11 రోజులుగా కొలిక్కిరాని చర్చలు

నేటి నుండి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామంటున్న కార్యదర్శి



9లో...



# ఆషాడ మాసం చివరి ఆదివారం అంగరంగ వైభవంగా బోనాల వేడుక

# భద్రాచలం ఆర్డీవో రత్నకళ్యాణి బదిలీ

**-నూతన ఆర్డీవోగా ఎల్.కిషోర్‌కుమార్**

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం రెవెన్యూ డివిజనల్ అధికారి ఆర్.రత్నకళ్యాణం బదిలీ అయ్యారు. నిర్మల్ జిల్లా రెవెన్యూ డివిజనల్ అధికారిగా బాధ్యతలు చేపట్టనున్నారు. కాగా భద్రాచలం నూతన ఆర్డీవో ఎల్.కిషోర్‌కుమార్ బాధ్యతలు స్వీకరించనున్నట్లు ప్రిన్సిపల్ సెక్రటరీ టూ గవర్నమెంట్ నవిన్ మిట్టల్ శనివారం రాత్రి విడుదల చేసిన బదిలీల ఉత్తర్వుల్లో పేర్కొని ఉంది.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్‌గా రాంబాబు

**- ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని జేసీ వెంకటేశ్వర్లు ఆదేశం**



16లో...

## వ్యయమెక్కువ-ప్రయోజనం తక్కువ ?

**(మొదటి పేజీ తరువాయి..)**

**ఎన్‌జిటిలో అభ్యంతరాలు :**

చెన్నయ్ సదరన్ జోన్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ బెంచ్‌ముందు భద్రాచలం కు చెందిన తెల్లం.నరేష్, ములుగు వాసి బుర్రా.లక్ష్మీనారాయణ అనేవారు ఓపి నెంబర్: 27/2023 ద్వారా కేసువేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాల అథారిటీస్‌తో పాటుగా, గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్‌ని కూడా ప్రతివాదులుగా చేర్చారు. సీతమ్మసాగర్ కి పర్యావరణ అనుమతులు లేకుం డానే పనులు సాగిస్తున్నారని, దీనివల్ల ఈచుట్టుపక్కల గిరిజన ప్రాంతాలకు కాలుష్య సమస్యలు వస్తాయని పిటిషనర్లు ఆందోళన వ్యక్తం చేశారు. మార్చి-2022 లో ఎన్‌జిటి జారీ చేసిన ఇంజంక్షన్ ఆర్డర్‌ని కూడా ధిక్క రించి బ్యారేజ్ పనులు చక్కబెడుతున్నారని ఆరోపించారు. ఎన్విరా న్‌మెంటల్ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ (ఈఐఎ) నోటిఫికేషన్-2006 ని వయ లేట్ చేయడమేనన్నారు. దీనిపై ట్రిబ్యునల్ స్పందించింది. ప్రతివా దులందరికీ నోటీస్‌లు ఇచ్చి వారి కౌంటర్‌లను స్వీకరించింది. ఇందులోని వాస్తవాలను పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని కూడా ట్రిబ్యు నల్ ఆదేశించింది. ఈనేపధ్యంలో టిఎస్ సర్కార్ కౌంటర్ దాఖలు చేసింది.

**తెలంగాణా ప్రభుత్వ వాదన ఇలా ఉన్నది :**

ఈ ఓపి లో తెలంగాణా ప్రభుత్వం కూడా సమాధానం చెప్పింది. పైన పేర్కొన్న అనుమతులన్నీ వచ్చిన తరువాత మాత్రమే సీతమ్మసాగర్ బ్యారేజ్ పనులు మొదలవుతాయని, ఐతే ఈ ఏడాది మార్చి-24 వ తేదీనుంచి జూన్-28 తేదీ ల మధ్యలో మిషనరీలు, షట్టర్‌ల తొలగింపులు మాత్రమే జరిగాయని చెప్పారు. అంతే కాకుండా సీతారామలిఫ్ట్ ఇరిగేషన్ ప్రధాన ప్రాజెక్ట్‌లో సీతమ్మసాగర్ రిజర్వాయర్ ఓ భాగం మాత్రమేనని, ఆ ప్రధాన ప్రాజెక్ట్‌కి ఇప్పటికే అన్నిరకాల పర్యావరణ అనుమతులు సమీకరించడం జరిగిందని వివరించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఇసి క్లియరెన్స్ వచ్చేదాకా పనులు చేపట్టబోమని వారు స్పష్టం చేశారు.

**వ్యయమెక్కువ-ప్రయోజనం తక్కువ :**

ఈ బహుళార్ధక సాధక రిజర్వాయర్ నిర్మాణంలో మరో అంశం కూడా ఆటంకంగా మారింది. అదేమంటే దీనిద్వారా పారించే సాగునీరు-ఇందులో ఉత్పత్తి జరిగే హైడెల్‌పవర్ జనరేషన్ ప్రక్రియల్లో పెట్టే ఖర్చుతో పోలిస్తే ప్రయోజనాలు చాలా స్వల్పమని కూడా అథారిటీస్ గణాంకాలు తీయడం విశేషం. పంప్‌హౌస్‌ల డిజైన్స్‌లో సివిల్ సెంట్రల్‌డిజైన్ ఆర్గనైజేషన్ వారు, ఎలక్ట్రోమెకానికల్ పనులకు జెన్‌కో విభాగం ఇప్పటికే సాంకేతిక అనుమతులు ఇచ్చినప్పటికీ ఈ వ్యయ-ప్రయోజనాల నిష్పత్తిలోని తేడాల కారణంగా ఇబ్బందులు ఎదురయ్యాయి. అయితే ఈ సమస్యని అధిగమించేందుకు ప్రభుత్వ మరో ఉపాయాన్ని ఆలోచించింది. కొత్తగా ఈ ఎత్తిపోతల డిజైన్‌లో ఇల్లందు ప్రాంతానికి కూడా అదనపు సాగునీటిని మళ్ళించేందుకు డిజైన్లలో మార్పులు ప్రతిపాదించారు. మరో రూ.2600 కోట్ల అంచనా వ్యయంతో 1.11 లక్షల అదనపు ఆయకట్టుకు సాగునీరందించాలని ప్రతిపాదిస్తున్నారు.

తద్వారా వ్యయ-ప్రయోజనాలను 1:1.7 నిష్పత్తికి తెచ్చి నష్టమనే మాట లేకుండా చేసుకోవాలనేది దీని ఉద్దేశ్యం. ఈ క్రమంలో ఈ వ్యయ-ప్రయోజనాల మధ్య వ్యత్యాసాల దిద్దుబాట్లు, రిజర్వాయర్ భూసేకరణ, అటవీభూముల రక్షణ, ఇత్యాది సాంకేతిక అవరోధాలను తొలగించుకుంటే ప్రభుత్వ ఆశయాలు నెరవేరతాయి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కూడా ఇదే చెప్పింది. మీరు ఎంత తొందరగా పర్మిషన్లు తెచ్చుకుంటే అంత తొందరగా పనులు చేసుకోవచ్చని స్పష్టం చేసింది. అయితే ఇవి ఎప్పుడు వస్తాయి ? ఎన్నికల్లోపు చేతికి అందుతాయా ? భూసేకరణకు ప్రభుత్వం వద్ద చాలినన్ని డబ్బులున్నాయా లేదా ? ఎన్నికల అనంతర పర్యవసానాలు ఎలా ఉంటాయి ? అనే అంశాలమీద రూ.3600 కోట్లతో నిర్మించాలనుకున్న ఈ సీతమ్మసాగర్ బహుళార్ధకసాధక బ్యారేజ్ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది.

## అలరించిన బ్రిలియంట్ స్వాగత సంబురాలు



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గల బ్రిలియంట్ జూనియర్ కళాశాల నందు ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత ఉత్సవం నిర్వహించారు. దీనిలో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ ముది గొండ రామకృష్ణ మాట్లాడుతూ .. విద్యార్థులకు మంచి గురువు దొరికి నప్పుడు వారు అనుకున్న లక్ష్యం చేరుకోవడం చాలా తేలిక అవుతుందని, నాకు బీఆర్‌ఎస్ లాంటి గురువు లభించడం ఎంతో అదృష్టం మీకు కూడా లభించినందుకు నేను సంతోషిస్తున్నామనని అన్నారు. గత సంవత్సరం ఎంపీపీ విభాగంలో రాష్ట్ర స్థాయి మార్కులు సాధించిన సీ.హెచ్.మానస (462), డీ.సుశ్రితరెడ్డి 460, బైపీసీ విభాగంలో ఎం.కుసుమప్రియ, ఈ.సాహితిలను సన్మానించారు. అనంతరం బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బీఎన్‌ఆర్ మాట్లాడుతూ .. ఉన్నతమైన లక్ష్యం కలిగి ఉన్న విద్యా ర్థికి ఉన్నతమైన విద్యాసంస్థ తోడైతే అత్యున్నతమైన ఫలితాలు వస్తా యని, బ్రిలియంట్ కుటుంబమునకు వచ్చినటువంటి మొదటి సంవత్సరం విద్యార్థులు క్రమ శిక్షణతో ఏకాగ్రతతో చదువుకుని గత సంవత్సరం రికార్డును తిరగరాయాలని ఆకాంక్షించారు. అనంతరం జరిగిన విద్యార్థుల నృత్యాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఉపాధ్యాయ బృందం విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుద్ధ్యం...

**(మొదటి పేజీ తరువాయి..)**

కార్యాలయంలో పనిచేస్తున్న 170 మంది పారిశుద్ధ్య కార్మికులు భద్రాచలం పట్టణంలో ఉభయ కమ్యూనిస్టు పార్టీల సహకారంతో ప్రజలను సహకరించాల్సిందిగా కోరారు. ఈ విజ్ఞప్తికి స్పందించిన ప్రజలు నేటి వరకు సహకరిస్తూ వచ్చారు. కానీ సమ్మె ప్రారంభమై 11 రోజులు ముగిసినా ప్రభుత్వం నుండి ఎటువంటి చర్చల దశ కనిపించకపోవడంతో ప్రజల నుండి కూడా వ్యతిరేకత ఏర్పడుతుంది. ఆదివారం భద్రాచలం పట్టణంలో ఎటు చూసినా చెత్త పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతుంటే భరించలేని ప్రజలు అనేక మంది పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకుని వెళ్ళి ఆవేదన వ్యక్తం చేసిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. ఒక పక్క ఆషాడ మాసం కావడం ఈ మాసంలో ఈగలు విపరీతంగా పెరగడం తెలిసిన విషయమే. దీనికి తోడు చెత్త చెదారం విపరీతంగా పెరగడంతో మరింత ఈగలు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇటీవల కాలంలో వింత రోగాలతో పట్టణ వ్యాప్తంగా అనేక చోట్ల పందులు, కుక్కలు మృతిచెందిన సంఘటనలు సైతం విధితమే. నేటికి వీటి మృతి కొనసాగుతూనే ఉన్నది. పట్టణ వ్యాప్తంగా ఒక పక్క దోమలు, ఈగలతో స్వైర విహారం, మరో పక్క పందులు, కుక్కలు వంటి జీవాలు చనిపోయి కంపుకొడుతుంటే ప్రజలు రోడ్డు మీద అడుగు పెట్టలేని పరిస్థితి ఉందని మహిళా సంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. పారిశుద్ధ్యంలో అధిక ప్రాధాన్యత ఇచ్చి ఎప్పుడు పరిశుభ్రంగా ఉండే ప్రధాన రహదారులు, దేవస్థానం పరిసర ప్రాంతాలు కూడా విషవాయువులతోను దుర్గంధం వెదజల్లుతుంది. అదేవిధంగా ఇటీవల కురిసిన వర్షాలకు డ్రైనేజీలు మొత్తం మురికి నీటితో నిండిపోయి దోమలను నిలయంగా మారాయి. దీనితో గత మూడు రోజుల నుండి భద్రాచలంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు విషజ్వరాల బారిన పడిన రోగులతో కిక్కిరిసినవి. ఇంత దుర్గంధంలో ప్రజలు చెత్తతో సహజీవనం చేస్తున్న అధికారులు చూసి చూడనట్లు ఉండడం వెనుక ఆంతర్యమేమిటని ప్రజాసంఘాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. తక్షణమే అధికారులు ఈ సమ్మె ముగింపుకు చర్చలు జరిపి పరిష్కార మార్గం చూపి పారిశుద్ధ్య పనులు ప్రారంభింపచేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. అయితే ఇట్టి సమ్మెపై ఉభయ కమ్యూనిస్టు పార్టీ నాయకులైన యం.బి.నర్సారెడ్డి, అకోజు సునీల్ పట్టణంలో నెలకొన్న పారిశుద్ధ్య పరిస్థితులపై ప్రభాతవార్త వివరణ కోరగా ... భద్రాచలంలో సమ్మె చేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల డిమాండ్లు న్యాయమైనవని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన కనీస వేతనం చట్టం అమలు చేయమని, నిత్యం పారిశుద్ధ్య పనుల్లో జీవించే కార్మికులు అనారోగ్యాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని, వారికి రూ.10లక్షల భీమా సౌకర్యం కల్పించమని కోరడం, ఉద్యోగ భద్రత కల్పించమనడం, జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించమనడం న్యాయమైన కోరికలని, ఇట్టి కోరికలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. భద్రాచలం పట్టణంలో ప్రజలు పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను అర్థం చేసుకుని సమ్మెకు సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

**-నేటి నుండి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామంటున్న కార్యదర్శి**

భద్రాచలం పట్టణంలో గత 11 రోజుల నుండి పారిశుద్ధ్య పనులు నిలిచిపోవడం, దుర్గాంధం వ్యాప్తి చెందడంపై స్థానిక గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లును ప్రభాతవార్త వివరణ కోరగా ఈ నెల 6వ తారీఖు నుండి కనీస వేతన చట్టం అమలు చేయాలనే డిమాండ్‌తో పాటు అనేక డిమాండ్లు అమలు చే యాలని తెలి యజేస్తూ అవి నెరవేరే వరకు సమ్మెకు వెళ్తునట్లు పారిశుద్ధ్య కా ర్మికులు సమ్మె నోటీసు ఇచ్చారని తెలియజేశారు. దీ ని స్ ప్రత్యామ్నాయంగా



జిల్లా అధికారుల అనుమతితో 11, 12 తారీఖుల్లో సుమారు 100 మంది కార్మికులను రోజువారీ పారిశుద్ధ్య పనుల కొరకు పిలిచి వారితో పనులు నిర్వహించామని తెలియజేశారు. కానీ అట్టి రోజు వారీ కూలీలను పారిశుద్ధ్య కార్మికులు అడ్డుకుని పారిశుద్ధ్య పనులకు ఆటంకం కల్పించడంతో చేసేది ఏమీ లేక అర్ధాంతరంగా పారిశుద్ధ్య పనులు నిలిపివేశామని అన్నారు. ప్రజల నుండి కూడా స్పందన రావాలని, వారి ఎదుర్కొంటున్న సమస్యపై వారు కూడా సహకరిస్తే తప్పనిసరిగా పట్టణంలో ఎటువంటి చెత్తాచెదారం లేకుండా పారిశుద్ధ్యం పనులు నిర్వహిస్తామని అన్నారు. ఏది ఏమైనా నేటి నుండి ఎట్టి పరిస్థితుల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించి తీరుతామని, అడ్డుకున్న వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అదేవిధంగా ప్రజలు కూడా సహకరిస్తూ పరిస్థితిని అర్థం చేసుకుని ఇండ్లలో వాడే చెత్త చెదారాను డంప్‌యార్డ్ ప్రదేశాలను తీసుకువచ్చి వేయాల్సిందిగా సూచించారు. పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ చేస్తున్న కోరికలలో ప్రధానమైన రూ.10లక్షల భీమా సౌకర్యాన్ని అమలు చేయడానికి జిల్లా పంచాయతీ అధికారి ఇన్సూరెన్స్ సంస్థలతో చర్చలు జరిపిందని, త్వరలో అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అంతేకాకుండా వారి కోరికల ప్రకారమే ఈఎస్ఐ, పీఎఫ్ విధానాన్ని అమలు చేస్తున్నామని తెలియజేశారు.

## భక్తి శ్రద్ధలతో మైదమ్మజాతర

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో ఆదివారం గ్రామదేవత మైదమ్మ జాతరను గ్రామ పెద్దలు, గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉదయాన్నే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించారు. సాయంత్రం అఖండ దీపంతో గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ భక్తులు అమ్మవారికి ప్రసాదాలను నివేదించారు. అనంతరం లక్ష్మీనగరం నుండి భారీ ఊరేగింపుగా ములకపాడు గ్రామంలో ఉన్న మైదమ్మ చెట్టు వద్దకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మైదమ్మ అమ్మవారికి భక్తులు తమ మొక్కుబడులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు గ్రామపెద్దలు, మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి విరాళం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్‌కు చెందిన పి.సునీకుమారి రూ.1లక్ష విరాళాన్ని అందజేశారు. ఆదివారం శ్రీస్వామి వారి దర్శనార్థం విచ్చేసిన ఈమె దర్శనానంతరం ఈ విరాళాన్ని దేవస్థాన అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు వితరణ గావించారు.

## విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ అని రాష్ట్ర ప్రభుత్వానికి బూటకపు మాటలని, రైతుల పేరిట వేలకోట్లు వక్కదాని పడుతున్నాయంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమంలో భాగంగా బూర్గంపహాడ్ విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ, మండల స్థాయి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఆశావాహులు, వివిధ అనుబంధ సంఘాల ప్రతినిధులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, పార్టీ సోషల్ మీడియా సభ్యులు, స్థానిక రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం వెంకటేశ్వర సాయి సేవా సమితికి నూతన చైర్మన్‌గా కురిచేటి శ్రీనివాసరావు

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

భద్రాచలం పట్టణంలోని సీతారామనగర్ కాలనీ నందు గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నూతన అధ్యక్షుడిగా కురిచేటి శ్రీనివాసరావుని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా



కురిచేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. నాకు కలియుగ ప్రత్యేక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారికి, గుడికి వచ్చే భక్తులకు సేవ చేసే అవకాశం ఇచ్చిన కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ముఖ్యులు సత్యనారాయణ, కల్కి పుల్లారావు, బండారు కృష్ణయ్య, రేపాక రాంబాబు, బీపీఎల్ నరేష్, ఉప్పల శారద, కురిచేటి రామచంద్ర మూర్తి, ఆలయ అర్చకులు నారాయణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు వెండి సహస్త్రధారను సమర్పించిన కురిచేటి

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఆదివారం భద్రాచలం పట్టణానికి చెందిన కురిచేటి శ్రీనివాస్ దంపతులు రూ.60వేల విలువ గల వెండి సహస్త్రధారను విరాళంగా దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు. ఆదివారం శ్రీసీతారామచంద్రస్వామి వారి దర్శనానికి విచ్చేసిన ఈయన దర్శనానంతరం ఈ సహస్త్రధార అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆవరణలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు.

# అపరిచిత వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండండి

### ఏసిపి రామాంజనేయులు

*కల్లూరు, జులై 16, ప్రభాతవార్త*

అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కల్లూరు ఏసిపి రామాంజనేయులు అన్నారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పట్టణ పరిధిలోని శాంతి నగర్ కాలనీకు చెందిన ఖమ్మంపాటి రమాదేవి అనే వివాహిత ఇంటికి బీకో కుమార్, చోటు కుమార్ అనే ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి ఆమెతో బంగారు ఆభరణములు మెరుగు పడతామనటంతో వెను వెంటనే ఆమె మెడలో ఉన్న బంగారు పుస్తెల తాడును వారి చేతికి అప్పగించడం జరిగిందని, ఆమె ఇచ్చిన బంగారు పుస్తెల తాడుకు మెరుగు పెట్టినట్లు వారు నటించి, ఒక గిన్నెలో లిక్విడ్ వేసి, అందులో పుస్తెల తాడును కొంత వరకు కరిగించి దానికి పసుపు పూసి గంట వరకు ఆ లిక్విడ్‌లో వేసిన బంగారు పుస్తెల తాడును తీయకూడదని,



ఒక వేళ తాడు తీస్తే వెంటనే ఇన్ఫెక్షన్ అవుతుందని చెప్పి, ఆ బంగారు తాడును ఒక పేపర్లో పెట్టి ఆమెకు తిరిగి ఇవ్వడం జరిగిందని బాధితురాలు తెలిపినట్లు ఏసిపి తెలిపారు. ఆ తరువాత బంగారు తాడును చూసుకోగా 40 గ్రాములు ఉండాల్సిన బంగారు పుస్తెలు 14 గ్రాములకు తరిగిపోయిందని అన్నారు. ఈ విషయమై కల్లూరు పోలీస్‌స్టేషన్‌లో ఆమె ఫిర్యాదు చేయగా ఎస్సై పూదరి రఘు తన సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టగా ఆదివారం ఉదయం గం. 9.00లకు మండల పరిధిలోని లింగాల గ్రామ సమీపంలో ఆ వ్యక్తులు సంచరిస్తూ ఉండగా, వారిని గుర్తించి విచారించగా వివరాలు బయటపడ్డాయని తెలిపారు. బీహార్ రాష్ట్రానికి చెందిన వీరు ఇలా



బంగారాన్ని కరిగించి తిరిగి బీహార్‌కు వెళ్ళి ఆ ద్రావణాన్ని అమ్ముకుని సొమ్ము చేసుకుంటూ ఆట్టి సొమ్ముతో జల్సాలకు పాల్పడి జీవనం కొనసాగిస్తుంటారని ఏసిపి తెలిపారు. వీరిపై గతంలో కైకలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో 2020లో ఒకే కేసు నమోదు అయినట్లుగా, ఇతర కేసులు కూడా ఉన్నట్లు విచారణలో వెల్లడైందన్నారు. ఈ ఇరువురిని అదుపులోకి తీసుకుని యుబైఎస్ 420, ఆర్‌బైడబ్ల్యూ ఐపిసి సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయటం జరిగిందని ఏసిపి రామాంజనేయులు వెల్లడించారు. ఈ విలేకర్ల సమావేశంలో సిఐ హనూక్, ఎస్సై పూదరి రఘు, ఎఎస్ఐ పుల్లారావు, కానిస్టేబుళ్ళు సుందరం, నరసింహారావు, అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీల్లో పట్టుబడిన పది కేజీల గంజాయి

*పెనుబల్లి, జులై 16, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ముత్తగూడెం రోడ్‌లో వై. జంక్షన్ వద్ద గత రెండు రోజులుగా ఎక్సైజ్‌శాఖ నిర్వహిస్తున్న విస్తృత తనిఖీల్లో భాగంగా ఆదివారం ఉదయం వైరా, సత్తుపల్లికి చెందిన అధికారులు అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకున్నారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కుంట నుండి విజయవాడకు వెళుతున్న ఆర్టిసి బస్సు ను ఆపి తనిఖీలు నిర్వహించగా పది కేజీల గంజాయి పట్టుబడింది. పట్టుబడ్డ బ్యాగ్‌లను పరిశీలించగా తమిళనాడు రాష్ట్రంలోని మధురై నగరానికి చెందిన యువకులుగా గుర్తించి వారిని



అదుపులోకి తీసుకున్నారు. నిందితులు ఏపిలోని చింతూరులో బస్సు ఎక్కారని, పెనుబల్లి వద్ద విజయవాడ వైపు వెళుతున్న జాతీయ రహదారిపై పట్టుబడినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీల్లో సత్తుపల్లి ఎక్సైజ్ సిఐ



రాజశేఖర్‌రావు, వైరా ఎక్సైజ్ సిఐ రమ్య, సత్తుపల్లి ఎక్సైజ్ ఎస్సై అల్లూరి సీతారామరాజు, వైరా ఎక్సైజ్ ఎస్సై కిరిటి, కానిస్టేబుల్ సీతారాం, నాగేశ్వరరావు, రేవంత్, విల్సన్, ప్రేమ్‌కుమార్, నర్సింహారావు తదితరులు ఉన్నారు.

# బాణాపురంలో ఓ కుల పెద్ద కులం పేరుతో రౌడీయిజం

### నా మాట వినాలి....

### వినకుంటే కుల బహిష్కరణే...

*ముదిగొండ, జులై 16, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో ఒక సామాన్య బీసీ కులస్తులపై అదే కులానికి చెందిన ఒక వ్యక్తి అగడాలు రోజు రోజుకు హద్దు అదుపు లేకుండా పోతున్నాయి. ఆయన నిరంతరం నిరంకుశ పాలనతో కుల పెద్దగా చలామణి అవుతూ నా దగ్గరనే డబ్బు ఉందని అహంతో, దాహోదంతో సామన్యులై న్యాయం, అన్యాయం అనేది లేకుండా తను ఏది చెబితే అదే న్యాయంగా అంటూ హుకుం జారీ చేస్తున్నారు. ఎవరైనా తన మాట వినకపోతే కులం నుండి బహిష్కరిస్తానని బెదిరింపులకు దిగుతున్నారు. కులం మొత్తం నేను చెప్పిన దానికే కట్టుబడి ఉండాలని సామన్యుల సైతం హుకూం జారీ వైనం. తన అరచాకాల నుండి అన్యాయం జరుగుతుందని గ్రహించి బాధితులు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన పోలీస్ స్టేషన్‌లో ఎందుకు వెళ్ళావు, ఎవ్వరిని అడిగి కేసు పెట్టావ్ అని బెదిరింపులకు గురి చేస్తున్నారని బాధితులు ఆవేదన చెందుతున్నారు. పెట్టిన కేసు కూడా వాపస్ చేసుకోకపోతే నీ అంతు చూస్తామని, కులాన్ని కాదని గ్రామంలో ఏలా తిరుగుతావో చూస్తా అంటూ అహంకార పూరితమైన మాటలను అంటున్నారు. ఒక వివాహితుడుకు భార్య ఉండగా రెండో పెళ్ళి చేసి చట్టాన్ని తన చేతుల్లోకి తీసుకొని నన్ను ఎవ్వరు ఏమి చేయలేరు... నేను చెప్పిందే చట్టం. నాకు అంతా తెలుసంటూ ఎవ్వరైనా నాకు ఎదురు మాట్లాడితే కుల బహిష్కరణ అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నాడు. తన మాట వినని వారినీ తనను ప్రశ్నించే వారిపై చుట్టుపక్కల వారిని రెచ్చగొట్టే సంబంధం లేని వ్యక్తులను గొడవకు దింపటం వెన్నతో పెట్టిన విద్య, రాజ్యాంగం కల్పించినటువంటి హక్కులను సైతం కాలరాస్తూ పెత్తనదారి విధానాన్ని అమలు చేస్తున్న ఇలాంటి మూర్ఖులను మండల అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకొని కుల బహిష్కరణ లేదనే దానిపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని బాధితులు కోరుతున్నారు.

# సమాజ సేవ, విద్యాభివృద్దే లక్ష్యం

*కోదాడ రూరల్, జులై 16 ప్రభాతవార్త*

సమాజ సేవ, విద్యాభివృద్దే లక్ష్యంగా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సేవలందిస్తుందని అసోసియేషన అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య సుబ్బమ్మ ఫంక్షన్ హాల్‌లో అసోసియేషన్ 18వ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇరుకుల్ల చెన్నకేశవరావుతో కలిసి పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్య పేద విద్యార్థులకు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని అందుకు తమ సహకారం అనిన విధాలుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకుళ్ల చెన్నకేశవరావు, జోనల్ చైర్మన్ సముద్రాల అశోక్ మాట్లాడుతూ సమాజ సేవలో అసోసియేషన్ ముందంజలో ఉంటుందని, మరిన్ని సేవా కార్యక్రమాలు రూపొందించి సమాజ సేవే లక్ష్యంగా ముందుకు కొనసాగుతామన్నారు. 28 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. పోటీల్లో పాల్గొన్న చిన్నారులు, మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కందిబండ వెంకటేశ్వరరావు, గోళ్ల చంద్రయ్య, చారుగండ్ల రాజశేఖర్, ఒరుగంటి శ్రీనివాసరావు, కాంతారావు, చక్కా కృష్ణప్రసాద్, రంగారావు, లోకేష్, శ్రీనివాసరావు, గరిణె శ్రీధర్, అనంత చక్రవర్తి, డాక్టర్ భరత్ చంద్ర పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

# సైదులు మృతదేహానికి నివాళులు



*ఖమ్మం (రూరల్), జులై 16, ప్రభాతవార్త :*

పద్మశ్రీ వనజీవి రామయ్య పెద్ద కుమారుడు దరిపల్లి సైదులు మృతదేహానికి పాలేరు నియోజకవర్గ బీసీసీ సభ్యులు రాయల



నాగేశ్వరరావు ఆదివారం నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్ల గ్రామం నందు పద్మశ్రీ వనజీవి రామయ్య పెద్ద కుమారుడు దరిపల్లి సైదులు (45) గుండెపోటుతో చనిపోయారు. ఈ మరణ వార్త తెలుసుకున్న పాలేరు నియోజకవర్గ పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల కాంగ్రెస పార్టీ అధ్యక్షులు కళ్ళెం వెంకటరెడ్డి, ముత్తగూడెం గ్రామ సర్పంచ్ గోన్నె భుజంగరెడ్డి, తిప్పిరెడ్డి, వీరారెడ్డి, లింగ పెద్ద శ్రీనివాసరావు, ఉపేందర్ రెడ్డి, రామాచారి , గోన్నె ప్రతాప్‌రెడ్డి, కూను నరేష్‌రెడ్డి, గుడిచుట్టూ గోపి, జయకాంత్, కాంగ్రెస్ పార్టీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోపాల్‌రెడ్డి సంతాపం

అనారోగ్యంతోమరణించిన వనజీవి రామయ్య పెద్ద కొడుకు దరిపల్లి సైదులు భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి మనోధైర్యాన్ని కాంగ్రెస్ నాయకులు రామిరెడ్డిగోపాలరెడ్డి కల్పించారు.ఆయన వెంట తీర్దల మాజీ సర్పంచ్ బోడ వెంకన్న, భూక్యా సురేష్‌నాయక్, యువజన కాంగ్రెస్ కో ఆర్డినేటర్ కిరణ్, మధు, పద్మనాభరెడ్డి, ఉపేందర్‌రెడ్డి, మనకర్‌రెడ్డి, అనుమల నాగరెడ్డి వేణు, పాత లింగాల ఎంపీటీసీ రామ్‌రెడ్డి, జగన్నాదన్‌రెడ్డి, తాళ్ళగూడెం ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గంగయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు బాపుసింగ్ వినోద్, రవి తదితరులు పాల్గొన్నారు.

## శాకాంబరి అలంకరణలో చిలకలగండి అమ్మవారు



*అశ్వారావుపేట రూరల్, జులై 16 ప్రభాతవార్త:*

ఆషాడ మాస ఆఖరి ఆదివారం పురస్కరించుకొని మండల పరిధిలోని వినాయకపురం వద్ద వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. మహిళలు పెద్ద ఎత్తున ప్రదర్శనగా బోనాలతో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ క్రమంలో అమ్మవారిని పలు రకాల కూరగాలతో అలంకరించగా శాకాంబరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బిర్రం రమాదేవి, ఆలయ ఇఒ సూర్య ప్రకాష్, సిబ్బంది, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.




# అగ్నిబాధిత కుటుంబాలకు కే.వీ.ఫౌండేషన్ ఆర్థికసహాయం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల వ్యాప్తంగా ఇటీవల అగ్నిప్రమాదాలు సంబవించి సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలను కే.వీ.ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొర్సా వెంకటేశ్వరరావు ఆదివారం అగ్నిబాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించారు. గ్రామచంద్రునిపేట గ్రామంలో కల్లూరి లక్ష్మీ, సవలం వీర్రాజు కుటుంబాలకు పెద్దబండిరేవు గ్రామంలో సోయం రాజమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే అనారోగ్యంతో బాధపడుతున్న పలు ఆదివాసీ కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్‌తెల్లం వరలక్ష్మి, ఏటీపీ రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి జయబాబు, కార్యదర్శి సవలం వీరస్వామి, రేసు వెంకటేశ్వర్లు, రేసు లక్ష్మయ్య, కొత్తపల్లి ఉపసర్పంచ్ కోర్సా రామచంద్రయ్య, ఎపీస్సీ జిల్లా అధ్యక్షుడు తెల్లం నర్సింహారావు, డివిజన్ అధ్యక్షులు మల్లుదొర, దుమ్ముగూడెం మండల గౌరవ అధ్యక్షులు రేసు ఆదినారాయణమూర్తి, రేసు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి దేవాలయానికి ఇత్తడి కుందులు అందజేత

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



దుమ్ముగూడెం మండల పరిధిలోని నడికుడి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న శ్రీమహంకాళి ఛాముండేశ్వరి అమ్మవారి దేవాలయానికి భద్రాచలానికి చెందిన భక్తులు ఆదివారం రెండు ఇత్తడి కుందులను ఆలయ అర్చకులకు అందజేశారు. భద్రాచలానికి చెందిన స్థపతి వెంకటరమణమూర్తి కుమార్తె అల్లుడైన గోవిందరావు, శారద దంపతులు, వారి కుటుంబసభ్యులు మహంకాళి ఛాముండేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి రెండు ఇత్తడి కుందులను ఆలయ అర్చకులు అరిందల యశ్వంత్‌శర్మ, హేమంత్‌కుమార్‌లకు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్‌లకు ఆర్థిక సహాయం

**-గ్రామపంచాయతీ వర్కర్‌ల సమస్యలను పరిష్కరించాలి**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామశివారులో గత కొన్ని రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని ఐఎఫ్‌టీయూ భద్రాచలం డివిజన్ నాయకులు కొండా చరణ్, దాసరి సాయన్నలు ఆదివారం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు కొంత ఆర్థిక సహాయాన్ని చేసి సంఘీభావాన్ని తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .. కార్మికులకు మినిమం బేసిక్ రూ.19వేలు చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్‌లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, జీవో నెంబర్ 51ను సవరించాలని, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రమాదవశాత్తు మరణించిన సిబ్బంది కుటుంబానికి రూ.10లక్షల నష్టపరిహారాన్ని చెల్లించాలని, కార్మిక పంచాయతీ కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం తీర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ డివిజన్ కన్వీనర్ కణితి భానుప్రకాష్, చర్ల మండల నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ రవాణా చేస్తున్న బియ్యం పట్టివేత

**-16 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న దుమ్ముగూడెం పోలీసులు**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

దుమ్ముగూడెం మండల పరిధిలోని బైరాగులపాడు గ్రామం వద్ద శనివారం రాత్రి బొలోరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని దుమ్ముగూడెం పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. దుమ్ముగూడెం సీఐ దోమల రమేష్ ఆదేశాల మేరకు ఎస్సై పి.కేశవరావు తమ సిబ్బందితో కలిసి బొలోరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 16 క్వింటాల రేషన్ బియ్యాన్ని పట్టుకుని వాహనంతో పాటు బియ్యాన్ని పోలీసు స్టేషన్‌కు తరలించారు. సమాచారాన్ని సివిల్‌సప్లై అధికారులకు అందించగా సివిల్‌సప్లై ఆర్.ఐ శ్రీరాం, కేసు నమోదు చేశారు. పట్టుకున్న బియ్యం విలువ సుమారు రూ.24వేలు ఉంటుందని నిర్ధారించారు.

## బోనమెత్తిన రాజారావుపేట భక్తబృందం

**జూలూరుపాడు, జూలై 16 - ప్రభాతవార్త:**



జిల్లాలోని జూలూరుపాడు మండలం రాజారావుపేట గ్రామంలో బోనాల సంబురాలు అంబరాన్నంటాయి. ఆషాడమాసం చివరి ఆదివారం రాజారావు పేట గ్రామస్తులు ఊరంతా కదిలి పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. గ్రామస్తులందరూ భక్తిశ్రద్దలతో బోనాలు తయారు చేసి నైవేద్యాలు సమర్పించి పెద్దమ్మ కోటమైసమ్మ తల్లికి మొక్కులు తీర్చుకున్నారు. ఆటపాటలతో డీజే చప్పుళ్లతో రాజారావుపేట గ్రామం నుంచి పాపకొల్లు శ్రీ కోటమైసమ్మ తల్లి వద్దకు కదిలి వెళ్లి బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాజారావుపేట గ్రామ యువత, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల జాతర

**కొత్తగూడెం లీగల్, జూలై 16 - ప్రభాతవార్త:**



బూడిదగడ్డలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం ఆషాడమాసం బోనాల సంబురాలు వైభవంగా జరిగాయి. శివసత్తుల నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్దలతో తమ బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక హోమాలు జరిగాయి.



## నాలుగు కేజీల గంజాయి పట్టివేత

**పాల్వంచ క్రైం, జూలై 16 - ప్రభాతవార్త:**



ఎక్సైజ్ ఉన్నతాధికారులు డిప్యూటీ కమిషనర్ ఖమ్మం జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ ఆదేశాల మేరకు డీపీఈవో నాగేంద్రరెడ్డి, ఏడీపీఈవో కొత్తగూడెం కరంచంద్, ఏడీపీఈవో ఖమ్మం తిరుపతిల ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం విశ్వసనీయ సమాచారం మేరకు వాహనాలు తనిఖీ చేశారు. నవభారత్ ఆటోస్టాండ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా బైక్‌పై అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు బ్యాగ్‌తో ఉండటం గమనించి వారిని ఆపి తనిఖీ చేశారు. బ్యాగులో సుమారు 4 కేజీల ఎండు గంజాయి లభించింది. వారిని విచారించగా చింతూరులో కొనుక్కొని అధిక లాభాలకు అమ్ముతూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. అలా చేయడం నేరం కనుక వారిని పట్టుబడిన గంజాయిని, వాహనాన్ని పాల్వంచ ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. ఈ రైడ్‌లో పాల్వంచ ఎస్‌హెచ్‌వో గురునాథ్ రాథోడ్, వై.సర్వేశ్వరరావు, నాగేశ్వరరావు, సురేష్‌లు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత వైద్యశిబిరం

**జఫర్‌గడ్, జూలై 16 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని మద్దెగూడెం గ్రామంలో బాలవికాస ఆధ్వర్యంలో వరంగల్‌లోని లక్ష్మీనరసింహ ఆస్పత్రి వారు సంయుక్తంగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలను వివిధ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం గ్రామసర్పంచ్ బల్లెపు వెంకట నర్సింగరావు మాట్లాడుతూ పేద ప్రజలకోసం బాలవికాస సేవాసంస్థ చేస్తున్న సేవలు మర్చిపోలేనివని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకోసం ఇలాంటి ప్రత్యేకంగా వైద్యశిబిరాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు నిఖిత, హర్షిక, నాగశ్రీ, బాలవికాస ప్రతినిధులు పాల్గొన్నారు.

## నిరుపేద మృతుల కుటుంబాలకు సహాయం

**బచ్చన్నపేట, జూలై 16 ప్రభాతవార్త :**

నిరుపేద కుటుంబాలకు ఆర్థికసాయం అందించడంలో ముందుంటున్న సామాజిక వేత్త, బీఆర్ఎస్ నాయకులు కొండి వెంకటరెడ్డి ఆదివారం మండలకేంద్రంలో అనారోగ్యంతో మృతిచెందిన మహ్మద్ మోహినుద్దీన్ కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు సహాయంగా కుటుంబానికి 50కిలోల బియ్యం, 5వేల నగదును వారి కుటుంబ సభ్యులైన ఎండి.అజమ్‌కి బీఆర్ఎస్ పార్టీ నాయకులు కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలకు ఆపదలో ఆదుకోవడానికి ముందు ఉంటానని, వారికి ఆర్థికసహాయాలు అందించడానికి ఎప్పుడు ఎల్లవేళలా సహాయం అందించడానికి ముందుంటానని అన్నారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ అడగకుండానే సహాయం అందించిన కొండి వెంకటరెడ్డికి ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు.

## తెలంగాణలో అధికారంలోకి బిజెపి



**కామేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:**

వచ్చే ఎన్నికలలో తెలంగాణలో అధికారంలోకి బిజెపి రావడం తథ్యమని ఆ పార్టీ ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, బీజేపీ టీచర్స్ సెల్ జిల్లా కన్వీనర్ వాంకుడోత్ హాథీరామ్‌నాయక్, రాష్ట్ర అటవీ హక్కుల కన్వీనర్ భూక్యా శ్రీనునాయక్ జిల్లా ఉపాధ్యక్షులు నాల్ల సోమసుందర్, గుగులోత్ రాంచందర్‌నాయక్ ధీమాను వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షులు గంగపురం కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని 119నియోజకవర్గల్లోనిర్వహిస్తున్న టీఫీన్ బైటిక్ కార్యక్రమంలో భాగంగా కామేపల్లి మండలం ఆర్‌కెపురంలో మండల పార్టీ అధ్యక్షులు జర్పల రామారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రధాని నరేంద్రమోడీ 9సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌లను ఆవిష్కరించారు. అర్హులైన పేదలతో డబుల్ బెడ్రూం ఇళ్ళకు ధరఖాస్తులు చేపించి ఈ నెల 24న అన్ని కలెక్టరేట్ కార్యాలయాల ముందు బీజేపీ తరుపున జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 25న రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా జీ నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోలూరి రామచంద్రయ్య, భాగం రంగారావు, వేముల వెంకట్‌నారాయణ, జాలే శ్రీనుయాదవ్, రాయల రమణ, జర్పల కృష్ణ, నరసింహారావు, కొమ్మినేని భద్రయ్య, టేకులపల్లి మండల అధ్యక్షులు బాలాజీ నాయక్, ఇల్లందు రూరల్ మండల అధ్యక్షుడు జరుపుల రాంచందర్‌నాయక్, కృష్ణ, భాస్కర్, వివిధ మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ కార్మికుల భిక్షాటన

**అనంతగిరి, జూలై 16 ప్రభాతవార్త**

సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరింది. ఆదివారం మండల పరిధిలోని వాయిలసింగారంలో పంచాయితీ కార్మికులు భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు రాధాకృష్ణ సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. సమ్మె చేపట్టి 10 రోజులు గడిచినా ప్రభుత్వం కార్మికుల సమస్యల పరిష్కారంలో చొరవ చూపకపోవడం అన్యాయమన్నారు. గ్రామాల్లో పనులు స్తంభించిపోయినప్పటికీ ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. వారి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ తదితరులు పాల్గొన్నారు.

## యర్రవరం బాల ఉగ్ర నర్సింహస్వామి ఆలయానికి ప్రత్యేక బస్సు సౌకర్యం

**కోదాడ రూరల్, జూలై 16 ప్రభాతవార్త**

మండల పరిధిలోని యర్రవరంలో గల ఉగ్ర బాల నరసింహసా ్వమి దర్శనం కొరకు ఈ నెల 17 నుండి ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి 30 నిమిషాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ డి. శ్రీహర్ష ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అదే విధంగా ఎంజిబిఎస్ నుండి యర్రవరం భక్తుల కొరకు హైద్రాబాద్ నుండి మద్యాహ్నం 2 గంటలకు బయలుదేరనున్నట్లు తెలిపారు. అదే విధంగా ప్రతి రోజు ఉదయం 3:30 గంటలకు యర్రవరం నుండి హైద్రాబాద్‌కు బస్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. కోదాడ నుండి యర్రవరంకు పెద్దలకు రూ. 30, పిల్లలకు రూ. 20 చార్జీ వసూలు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు 99592 26302 సంప్రదించాలన్నారు.

## శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**కోదాడ టౌన్, జూలై 16 ప్రభాతవార్త**

శాఖాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, మాంసాహారం వద్దు శాఖాహారం ముద్దు అంటూ పట్టణంలో శ్రీ మహాలక్ష్మి పిరమిడ్ ధ్యాన కేంద్రం ఆధ్వర్యంలో ఆదివారం శాఖాహార ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పిరమిడ్ ధ్యానులు, శాఖాహారులు పట్టణంలో శాకాహారం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ మాంసాహారం వలన కలిగే నష్టాలను తెలుపుతూ ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తూ కరపత్రాలు పంచారు. జీవ హింస వద్దు శాకాహారం ముద్దు, మానవులంతా ఆరోగ్యంగా ఉండాలంటే శాకాహారం తీసుకోవాలన్నారు.

## 20న జరిగే ఛలో ఎస్‌పిడి ఆఫీస్‌ను విజయవంతం చేయండి



**బోనకల్ ప్రభాతవార్త:**

కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 20వ తేదీన జరిగే చలో ఎస్‌పిడి ఆఫీస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చావా దుర్గా భవాని ఉపాధ్యాయ లోకానికి పిలుపునిచ్చారు. బోనకల్ మండల కేంద్రంలో జరిగిన కేజీబీవీ ఉపాధ్యాయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కనీస వేతనం కేజీబీవీ ఉపాధ్యాయులకు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, పిఆర్‌సి కమిటీ సూచించిన విధంగా సంవత్సరానికి రూ. వెయ్యి ఇంక్రిమెంట్ కేర్ టేకర్స్‌ను నియమించాలని, పని భారాన్ని తగ్గించాలని కాంటాక్ట్ విధానాన్ని రద్దు చేసి పర్మినెంట్ చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా కోశాధికారి వల్లం కొండ, రాంబాబు, మండల కమిటీ సభ్యులు రాణి, కెజిబివి ఎస్ఓ కమలవాహిని, శైలజ వసుంధర, కవిత, రత్నమాల, లావణ్య, మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు రామకృష్ణ, మండల అధ్యక్షులు బి. ప్రీతం, జిల్లా నాయకులు సదాబాబు, చంద్ర ప్రసాద్, కే. రమేష్, పి. నరసింహారావు, పి. గోపాల్‌రావు, చిన్న రంగారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన బీసీ కులాల వారికి రుణాలు ఇవ్వాలి

**కామేపల్లి, జూలై 16 ప్రభాతవార్త :**



అర్హులైన బీసీ కులాల వారికి ప్రభుత్వం రుణాలను సత్వరమే ఇవ్వాలని కామేపల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా లాలు నాయక్ ఆదివారం డిమాండ్ చేశారు. మండలంలో చేతివృత్తుల బీసీ కులాల కొరకు వ్యక్తిగతంగా రూ. లక్ష లోన్ కొరకు నమోదు చేసుకున్న అర్హత గల ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా రూ. లక్ష ఇవ్వాలని అన్నారు. గ్రామాలలో గ్రామ సభ ద్వారా గాని, లాటరీ ద్వారా గాని లబ్ధిదారులను ఎంపిక చేయాలని, అలా కాని పక్షంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేతి వృత్తి చేసుకునే నిరుపేదలకు, వితంతు మహిళలకు, వికలాంగులను మొదటి జాబితాలో ఎంపిక చేయాలని అన్నారు. ఆ విధంగా కాకుండా అధికార పార్టీ వారు సూచించిన వ్యక్తులనే ఎంపిక చేస్తే పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ పక్షాన బీసీ లబ్ధిదారులచే ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. ఆన్‌లైన్ నమోదు చేసుకున్న చాలా మంది పేర్లు కూడా తొలగించారని వారి పేర్లను వెంటనే అర్హత గల జాబితాలో చేర్చాలని లాలునాయక్ కోరారు.

## సాతానిగూడెంలో అష్ట కష్టాలు పడుతున్న డబుల్‌రూమ్ లబ్ధిదారులు

**కామేపల్లి, జూలై 16 ప్రభాతవార్త:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 50డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయటంతో అట్టి ఇండ్ల నిర్మాణ పనులను ఏడాదిన్నర క్రితమే పూర్తి చేశారు. ఆరు నెలల క్రితం ఎంపిక చేసిన లబ్దిదారులకు అధికారులు అందజేయడంతో వారు గృహ ప్రవేశం చేశారు. అయితే ఇల్లు నిర్మించిన ప్రభుత్వం, సంబంధిత అధికారులు విద్యుత్ సౌకర్యాన్ని విస్మరించారు. దీంతో కామేపల్లి మండలం సాతానిగూడెం గ్రామంలో లబ్దిదారులు అంధకారంలో అవస్థలు పడుతున్నారు. విద్యుత్ సౌకర్యం కొరకు ఏడాదిన్నర నుంచి ఎదురుచూస్తున్నారు. అయినా ఫలితం లేకపోవడంతో వారు పడుతున్న బాధలు చెప్పలేని విధంగా ఉన్నాయి. ఇప్పటికైనా ఈ విషయమై ప్రభుత్వం, సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి విద్యుత్ సదుపాయం కల్పించి ఆదుకోవాలని డబుల్ బెడ్ రూం కాలనీవాసులు, గ్రామస్తులు ఆదివారం డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన చేస్తామని హెచ్చరించారు.




## పొంగులేటి నియామకం పట్ల హర్షం



**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ టీపీసీసీ ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని ప్రచార కమిటీ కో చైర్మన్‌గా నియమించినందుకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి, శాసనసభాపక్ష నాయకుడు మల్లు భట్టి విక్రమార్కకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నర్సింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, ఎర్రుపాలెం సొసైటీ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటీసీ సభ్యులు అంకసాల శ్రీనివాసరావు, యన్నం పిచ్చిరెడ్డి, బనిగండ్లపాడు సొసైటీ అధ్యక్షులు శీలం అక్కిరెడ్డి, బిసి సెల్ అధ్యక్షులు కోటపాటి పాండు రంగారావు, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణవతు శ్రీను, సర్పంచులు యరమల వెంకటరెడ్డి, వెర్రు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రజక సేవా సంఘం మండలం నూతన కమిటీ ఎన్నిక

**ఎర్రుపాలెం ప్రభాతవార్త:**



మండలం మామునూరు గ్రామంలో మాజీ మండల అధ్యక్షుడు కుడుపుగంటి ఉద్దండు అధ్యక్షతన మండల నూతన కమిటీని ఏన్నుకోవడం జరిగింది. నూతన రజక సేవా సంఘం ఎర్రుపాలెం మండల అధ్యక్షుడిగా మల్లారపు బాలాజీ, మండల ప్రధాన కార్యదర్శిగా పంతంగి గోపిరాజ్‌ని నూతనంగా ఏన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రజక సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు తమ్మారపు బ్రమ్మాయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మటూరి రామకృష్ణ, సీనియర్ మండల రజక సేవా సంఘం నాయకులు తూపాకుల నాగేశ్వరరావు, మధిర వ్యవసాయ మార్కెట్ నూతన కమిటీ డైరెక్టర్‌గా ఏన్నికైన తలుపుల విజయ్‌బాబుని గ్రామాల నుంచి వచ్చిన రజక కుటుంబం సభ్యులందరూ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూతనంగా మండల కమిటీలో ఏన్నికైన ఉపాధ్యక్షుడుగా మల్లారపు గోపాలరావు, సహాయ కార్యదర్శి గొల్లపల్లి గోపయ్య, ప్రచార కార్యదర్శిగా శాలిక జీవన్ కుమార్, కోశాధికారిగా గరిడేపల్లి వెంకటలక్ష్మి తదితరులు ఎన్నికైయ్యారు.

## పంచాయతీ కార్మికులపై కనికరం చూపని ప్రభుత్వం

**బోనకల్ ప్రభాతవార్త:**

బోనకల్ మండలం గ్రామ పంచాయతీ సిబ్బంది గత 30 నుంచి సంవత్సరాల నుంచి గ్రామపంచాయతీలో సేవలు అందిస్తున్నారని అయిన గ్రామ పంచాయతీ సిబ్బంది బతుకులు మారలేదని, అన్ని రకాల పనులు చేస్తున్న కానీ ఉద్యోగులు గుర్తించకుండా ఈ ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది మీద కనికరం లేని ప్రభుత్వమని నిరుపించుకుందని గ్రామపంచాయతీ కార్మికులు వాపోయారు. కరోనా టైంలో గ్రామపంచాయతీ సిబ్బంది చేసిన సేవ గుర్తించి మెము అడిగే న్యాయమైన డిమాండ్ పరిశీలించి గ్రామపంచాయతీ సిబ్బంది, ఉద్యోగులను గుర్తించి కనీస వేతనం, ఉద్యోగ భద్రత పిఎఫ్, ఎస్ఇ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు ఈ ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది మీద కనికరం చూపించి వెంటనే గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు.




## తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బోనాల జాతర

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 16 - (ప్రభాతవార్త):



ప్రతీ ఏటా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకునే పండుగ బోనాల పండుగ అని, అనాదిగా ఈ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అన్నారు. పట్టణంలోని బూడిదగడ్డ ఏరియాలో మహంకాళి దేవాలయంలోఆదివారం జరిగిన అమ్మవారి బోనాల జాతర మహోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాబీర్‌పాషాకు ఆలయ ప్రధాన అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. కౌన్సిలర్ బోయిన విజయకుమార్, పి.సత్యనారాయణ చారీ, స్థానికులు పల్నాటి ప్రశాంత్‌లు పాల్గొన్నారు.

## భూమి నాది,కాకపోతే చావడానికైనా సిద్ధం

నర్సింహులపేట, జూలై 16,(ప్రభాతవార్త

భూమి నాదికాకపోతే చావడానికైనా సిద్ధమని అధికార పార్టీకి చెందిన నాయకుడు నాభూమిని ఖబ్జాతో కాజేయాలనే ప్రయత్నం చేస్తున్నాడని డిఫెన్సు ఉద్యోగి పుల్‌సింగ్ ఆవేదనను వ్యక్తం చేశారు. ఆదివారం తన వ్యవసాయ భూమిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....మండలంలోని వస్రాంతండా శివారు ఒంటిగుడిసే తండాకు చెందిన పుల్‌సింగ్ వృత్తిరీత్యా విశాఖపట్నంలోని నేవీ విభాగంలో విధులు నిర్వహిస్తున్నారు.ఆయనకు వంతడుపల శివారులోని కస్తూర్బా బాలికల విద్యాలయం పక్కన 2005లో వ్యవసాయ భూమిని కొనుగోలు చేశామని,మండల అధికార పార్టీకి చెందిన నాయకుడు తనకు ఉండబడిన 4.30 ఎకరాల భూమిలో కొంతభూమిని స్కూల్‌కు విరాళం ఇవ్వగా,మిగితా భూమిని అమ్ముకున్నాడని,అమ్ముకున్న భూమి సర్వే నెంబర్ ధరణిలో వేరే నెంబర్ ఉండటంతో అధునుగా భావించి అమ్మినటువంటి స్కూల్ భూమి నాది అని తప్పుడు ధృవీకరణ పత్రాలు సృష్టించి నాపై దౌర్జన్యానికి దిగుతున్నాడన్నారు.తాను గత 20సంవత్సరాలుగా వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్న ఈ భూమిపై ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకుని ఈ భూమి నాది అని జులుం చేస్తున్నారన్నారు. తనలాంటి వారిపై అధికార పార్టీకి చెందిన నాయకులు దౌర్జన్యానికి పాల్పడటం సరికాదని,చట్టప్రకారం చూసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

## డోర్నకల్ నియోజకవర్గంలో బిజేపి పార్టీ గెలుపు ఖాయం

నర్సింహులపేట, జూలై 16,(ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో బిజేపి పార్టీ గెలుపు ఖాయమని బిజేపి నియోజకవర్గ ఇంచార్జీ లక్ష్మన్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవస్థాన ఆవరణలో పార్టీ నేతలు,కార్యకర్తలు ఒకే కుటుంబమని చాటే విధంగా టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటివద్దనుండి తెచ్చుకున్న సద్దిమూటలను విప్పి అంతా ఒక్కచోట కూర్చోని సామూహిక భోజనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....బిజేపి పార్టీ నియోజకవర్గంలో బలంగా ఉందని,రాబోవు ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసి, బిజేపి పార్టీని గెలిపించుకోవడానికి ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని సూచించారు.రాష్ట్రంలో బిఆర్ఎస్, కాంగ్రేస్ పార్టీలను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చీకటి మహేష్,రాష్ట్ర నాయకురాలు దేవికా నాయక్,జిల్లా ఉపాధ్యక్షురాలు కాంతమ్మ,నియోజకవర్గ కన్వీనర్ తాడ పూర్ణచందర్‌రెడ్డితోపాటు పలు మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# మహంకాళి అమ్మవారికి ఘనంగా బోనాల ఉత్సవాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 16 - (ప్రభాతవార్త):





మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు బూడిదగడ్డలోని శ్రీశ్రీశ్రీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ, కౌన్సిలర్లు అంబుల వేణు, విజయ్, సత్యనారాయణ చారీ, కో ఆప్షన్ సభ్యులు దూదల బుచ్చయ్య, బీఆర్ఎస్ నాయకులు తాండ్ర శ్రీను, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తో పేదల కష్టాలు తీరుతాయి

నెల్లికుదురు( దంతాలపల్లి), జూలై 16, ప్రభాతవార్త



రాష్ట్రంలో మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే నిరుపేదల కష్టాలన్నీ తీరుతాయని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని బొడ్లాడ గ్రామంలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి అందరు కలసికట్టుగా పనిచేసి పార్టీని గెలిపించాలన్నారు. పార్టీ అధికారంలోకి వస్తుందన్న ధైర్యాన్ని ప్రజల్లో నింపి వారికి అండగా ఉంటామన్న భరోసాని కల్పించాలన్నారు. కాంగ్రెస్‌పార్టీ రైతు పార్టీ అని ఆది నుండి రైతుల కోసం అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టిందన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఓటమి భయంతో రైతుసమావేశాలు ఏర్పాటు చేస్తున్నారని విద్యుత్ సాకుతో వారికి మాయమాటలు చెప్పాలని చూస్తున్నారని రాష్ట్రంలో రైతులు బిఆర్ఎస్ నాయకుల మాయమాటలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ విజయం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ సతీష్‌రెడ్డి, వీరభద్రం, శ్రీనివాస్‌రెడ్డి, సుధాకర్, మహేష్, శ్రీనివాస్, సతీష్, రాములు, రమేష్, ఆయా గ్రామపార్టీ అధ్యక్షులు మల్లేషం, దేవేందర్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ బాలాజీనాయక్, సతీష్, ఎల్లారెడ్డి, అశోక్, రాము, శ్రీనివాస్, సుధాకర్, ఉపేందర్, రాజు, శివ, శ్రీకాంత్, ముకేష్, గణేష్, భాస్కర్, బిక్షపతి, సురేష్, శ్రీనివాస్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వరం సిఎం సహాయనిధి పథకం

నర్సింహులపేట, జూలై 16,(ప్రభాతవార్త

పేదలకు వరం సిఎం సహాయనిధి పథకమని స్థానిక ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని పడమటిగూడెం గ్రామానికి చెందిన లబ్దిదారులకు సిఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు పాతూరి రమేష్‌రెడ్డి,మండల నాయకులు శ్రీశైలం, భూక్య వీరునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## మండల కాంగ్రెస్ అధ్యక్షురాలిగా కవిత

ఇనుగుర్తి, జూలై 16, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన వర్రె కవితను మండల కాంగ్రేస్ అధ్యక్షురాలుగా జిల్లా మహిళా కాంగ్రేస్ అధ్యక్షురాలు నూనావత్ రాధ ఆధ్వర్యంలో పార్టీ ఆదేశాల మేరకు నియమించినట్లు మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు తోట వెంకన్న, నాయకులు గుజ్జునూరి బాబురావు, రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు ప్రణయ్, ఉపాధ్యక్షులు వెంకన్న, ఇస్లావత్ చందు, నాగారం గ్రామపార్టీ అధ్యక్షులు సతీష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ఐకమత్యంతో ముందుకు సాగాలి

తొర్రూరు,జూలై 16,(ప్రభాతవార్త



తొర్రూరు డివిజన్ కేంద్రము లోని స్థానిక మున్సిపాలిటీలో మున్నూరు కాపు సంఘం బాధ్యులు ఐక్యమత్యంతో ముందుకు సాగాలని జలకం శ్రీనివాస్ అన్నారు.ఆదివారం పాటిమీద దేవాలయం లో మున్నూరు కాపు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతం,కార్యాచరణ తదితర అంశాలపై చర్చించడం జరిగిందన్నారు.కాపులు ఐక్యంగా ఉంటేనే ఏదైన సాధించుకోవచ్చు అని కాపుల సమస్యలు పరిష్కరించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామని వ్యవసాయమే ప్రధాన వృత్తిగా మున్నూరు కాపు కులస్తులు జీవిస్తున్నారని కాపు బిడ్డలంత రైతు బిడ్డలని అన్నారు.23వ తారీకు ఆదివారం రోజున మున్నూరు కాపు నూతన కమిటీని ఎన్నుకొనుటకు నిర్ణయించడం జరిగిందన్నారు.సంఘం బలోపేతం చేయడమే లక్ష్యం గా ప్రతి ఒక్క కాపు బిడ్డ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఇప్పటికే మున్నూరు కాపు సభ్యత్వం 30 మందిని తీసుకోవడం జరిగిందని వరపతి సంఘంలో 12,మంది సభ్యులు చేరారని అన్నారు.ఇదే స్ఫూర్తితో కాపు కులస్తులందరు ముందుకు సాగాలని తెలిపారు. ఉప్పు తిరుమలయ్య,ఆకుల పుల్లయ్య,కొమ్ము దేవేందర్, మూల చంద్రశేఖర్,గడల శ్రీనివాస్,సలుగు నాగన్న,సలుగు నర్సయ్య, ఆకుతోట యాకన్న,గాండ్ల వెంకన్న,మారుపెల్లి రవికుమార్, సుకన్య పాలిశెట్టి శ్రీనివాసరావు,జలకం శివకుమార్,జలకం నవీన్,బల్లకారి సోమయ్య,మలిశెట్టి యాకయ్య,పుప్పాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో స్వచ్ఛత పక్వాడకు బహుమతులు

**- మొదటి స్థానంలో శ్రీరాంపూర్ ఏరియా**

కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా జూన్ నెల 16వ తేదీ నుంచి 31వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వచ్ఛత పక్వాడ 2023 కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా అన్ని ఏరియాలను భాగస్వాములను చేస్తూ బొగ్గు మంత్రిత్వ శాఖ వారి మార్గదర్శకాల ప్రకారం పరిసరాల పరిశుభ్రత, శుభ్రమైనటువంటి మంచినీరు. శుభ్రమైనటువంటి వర్షపు నీటిని ఒడిసిపట్టేటువంటి నిర్మాణం తదితర కార్యక్రమాలపై అన్ని ఏరియాల్లో గనులు, విభాగాల్లో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి సంబంధించిన ఫోటోలు,



వీడియోలను కార్పోరేట్‌లో ఏర్పాటు చేసిన ఆరుగురు సభ్యుల కమిటీ శనివారం పరిశీలించారు. వారి పరిశీలన నిర్ణయం తర్వాత ఐదు ఏరియాలను విజేతలుగా ప్రకటించారు. సంస్థ వ్యాప్తంగా ఓవరాల్ కేటగిరి కింద ఉత్తమ స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించిన శ్రీరాంపూర్ ఏరియాను ప్రకటించారు. అదే విధంగా వరుసగా మణుగూరు, ఆర్జీ2, కార్పోరేట్, బెల్లంపల్లి ఏరియాలు తర్వాతి నాలుగు ఉత్తమ ఏరియాలుగా కమిటీ నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో జీఎం ఎన్విరాన్‌మెంట్, కన్వీనర్ జీవీఎల్ గణపతి, జీఎం పర్సనల్ వెల్ఫేర్ అండ్ ఆర్‌సీ కట్టా బసవయ్య, జీఎం ఎడ్యుకేషన్ వెంకటేశ్వరరావు, జీఎం హెచ్ఆర్‌డీ కో ఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, ఏసీఎంవో సుజాత, ఏజీఎం వెల్ఫేర్ శ్రీనివాసరావు, ఎస్ఈ సివిల్ రాజేంద్రకుమార్, డిప్యూటీ మేనేజర్ ఫజల్ రెహమాన్, ఇతర అధికారులు, ప్రతినిధులు, ఎన్విరాన్‌మెంట్, పర్సనల్ విభాగ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణిలో ఎలక్ట్రీషియన్ (ట్రైనీ) కేటగిరి I పోస్టుల భర్తీకి రాత పరీక్ష

కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:



సింగరేణి సంస్థలో ఖాళీగా ఉన్న ఎలక్ట్రీషియన్ (ట్రైనీ) కేటగిరి 1 పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేసేందుకు ఆదివారం స్థానిక మహిళా డిగ్రీ , పీజీ కళాశాలలో రాత పరీక్ష నిర్వహించారు. 79 ఖాళీలకు గాను అర్హులైన 159 మంది అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయగా 144 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 2 రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో సీసీ కెమేరాల నిఘా మధ్య నిర్వహించారు. సింగరేణి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ పరీక్షా కేంద్రాన్ని జీఎం పర్సనల్ వెల్ఫేర్ బసవయ్య పర్యవేక్షించారు. జీఎం విజిలెన్స్ ప్రసాదరావు, చీఫ్ సెక్యూరిటీ శశిధర్‌రాజు, డీజీఎం పర్సనల్ ధన్పాల్ శ్రీనివాస్, పి.వేణు గోపాలరావు, డీవైపీఎం నాగేశ్వరరావు, మహిళా డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## గూడెంలో అభివృద్ధి పడకేసింది

**- అధికార పార్టీ పట్టించుకోదు**

**- బీఎస్పీకి ఒక్క అవకాశం ఇవ్వండి : కామేష్**

కొత్తగూడెం మున్సిపాలిటీ, జూలై 16 - ప్రభాతవార్త: కొత్తగూడెం నియోజకవర్గంలో జరగాల్సిన అభివృద్ధి ఇంకా ఉందని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డు కూలీలైన్‌లో ఆదివారం ఆయన పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ బీఎస్పీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కరపత్రాలను పంపిణీ చేసూనత వార్డు ప్రజలను వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ... కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో పదేళ్లే వెనక్కి వెళ్లిందని విమర్శించారు. అధికార పార్టీ ఎమ్మెల్యే వనమా ప్రజా సమస్యలను గాలికి వదిలేసి తిరుగుతున్నారని ఆరోపించారు. వార్డుల్లో డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేదని, ఈ వర్షాకాలంలో అంటురోగాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. గంధం మల్లికార్జున్ రావు, చెనిగారపు నిరంజన్ కుమార్, సిద్దంకి మల్లేష్, జర్పుల కల్యాణ్, గుగులోత్ రాహుల్ పాల్గొన్నారు.



## బీజేపీ ఆధ్వర్యంలో టిఫిన్ బైటక్

కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిఫిన్ బైటక్ కార్యక్రమం కొత్తగూడెంలోని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో సెంట్రల్ పార్కులో నిర్వహించారు. ప్రతీ నాయకుడు, కార్యకర్తనత వారింట్లో తయారు చేసుకున్న టిఫిన్ తీసుకొని అందరూ ఒక చోట కూర్చొని అందరూ కలిసి టిఫిన్ చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం చేయాల్సిన కార్యక్రమాలను చర్చించుకున్నారు. జిల్లాలో ఐదు నియోజకవర్గాల్లో ఈ కార్యక్రమంలో ప్రతీ నెల 16వ తేదీన నిర్వహించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఐటీయూసీ పోరాట ఫలితంగానే వేతనాల పెంపు హామీ

**- సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా**

కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:



ఏఐటీయూసీ దశల వారీగా చేపట్టిన పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్నం భోజన కార్మికుల వేతనాల పెంపు అమలుకు హామీ ఇచ్చిందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే సాబీర్‌పాషా అన్నారు. ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో ఆదివారం జరిగిన మదానటయహ్న భోజన కార్మికుల జిల్లా స్థాయి జనరల్‌బాడీ, విజయోత్సవ సభ జరిగింది. సభకు ముఖ్య అతిథిగా హాజరైన సాబీర్‌పాషా మహిళా కార్మికులకు ఉద్దేశించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు రూ.3 వేల గౌరవ వేతనం చెల్లిస్తామని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన జీవోను విడుదల చేశారని, ఆ జీవో అమలుకు నోచుకోకపోవడం దురదృష్టకరం అన్నారు. అందుకోసమే ఉద్యమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సత్యనారాయణ, నరాటి ప్రసాద్, వేల్పుల మల్లికార్జున్, దాసుల పుష్పావతి, సత్తెనపల్లి విజయలక్ష్మీ, ప్రభావతి, మంగ, క్రాంతి, పద్మ, లక్ష్మీలు పాల్గొన్నారు.




## గుంటల పడ్డ రోడ్లను బాగు చేయించిన సీఐ

పాల్వంచ, జూలై 16 - ప్రభాతవార్త:



పాల్వంచలోని అంబేద్కర్ సెంటర్‌లో ప్రధాన రహదారిపై, మున్సిపల్ వాటర్ పైప్‌లైన్ తరచూ లీక్ అవుతుండటంతో భారీ గుంట ఏర్పడింది. రాత్రి సమయంలో వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇది గమనించి సీఐ వినయ్‌కుమార్ ఆదివారం ప్రమాదకరమైన రోడ్లకు మరమ్మతులు చేయించారు. దగ్గరుండి సమస్యను పరిష్కరించినందుకు పట్టణ ప్రజలు, ఆటో డ్రైవర్లు, వాహనదారులు సీఐకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గుట్టగూడెంలో ఆరోగ్యశిబిరం విజయవంతం

ములకలపల్లి, జూలై 16 ప్రభాతవార్త :



మండల పరిధిలోని గుట్టగూడెం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఎంపీటీసీ తాటి తులసి, మానవహక్కుల సంస్థ బాధ్యులు గుజ్జుల వేణుగోపాల్‌రెడ్డి బాలాజీ హాస్పటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ శిబిరంలో మూకమామిడి పంచాయతీ పరిధిలోని గ్రామాల ప్రజలు పాల్గొనగా వైద్యులు రవినాయక్ వారికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో బాలాజీ ఆసుపత్రి మేనేజర్ రవీందర్‌నాయక్, ఆసుపత్రి సిబ్బంది, సబ్‌సెంటర్‌లో ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శి అరుణ్‌కుమార్, గుమాస్తా జయరాజు, కృష్ణకుమారి, తాటి వీరభద్రం, గ్రామస్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**-ఆటో, బియ్యం స్టేషన్‌కు తరలింపు**

ములకలపల్లి, జూలై 16 ప్రభాతవార్త : అక్రమంగా తరలిస్తున్న పీడీఎస్(రేషన్ బియ్యం) బియ్యాన్ని ములకలపల్లి పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. ఎస్సై సాయికిషోర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని జగన్నాధపురం వైపు ఆటోలో తరలిస్తున్న 100 కిలోల బియ్యాన్ని, ఆటోను, ఓ వ్యక్తిని వాహన తనిఖీల్లో ఎస్సై అదుపులోకి తీసుకున్నారు. ఆటోలో చూడగా పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించి ఆటోను సీజ్ చేసి రామారావును అదుపులోకి తీసుకుని బియ్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టు బడిన బియ్యాన్ని సివిల్‌సప్లై అధికారులకు పంపనున్నట్లు ఎస్సై తెలిపారు.



# రైతన్నా.. జర భద్రం!

- చిత్తడి కాలం..పాములతో పైలం
- ప్రకృతి వైపరీత్యాలు,విద్యుత్‌తో పొంచిఉన్న ప్రమాదాలు
- ఏమరపాటుగా ఉంటే ప్రాణాలకే ప్రమాదం
- వ్యవసాయ పనుల్లో జాగ్రత్తలు తీసుకోవాలి



**కరకగూడెం,ప్రభాతవార్త:**
జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురియడంతో వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు వానాకాల పంటకు వ్యవసాయ పనులు ప్రారంభించారు. పొలం పనుల్లో రైతులు,వ్యవసాయ కూలీలు బిజీగా మారారు.వర్షాకాలం కావడంతో అనుకోకుండా సంభవించే ప్రకృతి వైపరీత్యాలు,పంటపొలాల్లో ఉండే విద్యుత్ మరమత్తు పనులు,మందుల పిచికారీ పనులతో ఒక్కోసారి ప్రమాదాలకు గురవుతుంటారు.పాములు,విషపురుగులు నిత్యం వ్యవసాయ క్షేత్రాల్లో ఉంటూ పంటల దిగుబడి పెంచుకోవడం,అదిగమించడం రైతులకు పరీక్ష కాలం వంటిది.ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేని పరిస్థితి. పిడుగు పాటు,విద్యుత్ విపత్తులు,విష పురుగుల సంచారం,మందుల పిచికారీ వంటి సమయాల్లో రైతన్నలు ప్రమాదాల భారిన పడడంతోపాటు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు తరుచూ వింటూనే ఉంటాం.పడిన ఉన్న పొలాల్లో పచ్చికబైయళ్ల పెరగడంతో ఎక్కడ ఏ విషపురుగుందో గుర్తు పట్టడం కష్టంగా ఉంటుంది.అయితే అన్నదాత అప్రమత్తంగా ఉండి కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాలను అధిగమించవచ్చని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు. వ్యవసాయ క్షేత్రాల్లో రైతులు,వ్యవసాయ కూలీలు పాటించాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక కథనం..

### విపత్తులతో అప్రమత్తంగా ఉండాలి

వర్షాకాలం పొలాల్లో ఉన్న కరెంటు మోటారులలో వర్షం నీరు చేరిసమస్యలు వస్తుంటాయి.వీటిని సరిచేసేందుకు రైతులు జాగ్రత్తలు పాటించకుండా మోటారులను ముట్టుకోవడం వల్ల విద్యుత్ ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది.మోటారు బోర్డులో స్టార్టర్ వర్షానికి తడవకుండా ఉండే ప్లాస్టిక్ డబ్బాలు అమర్చుకోవాలి,మోటార్లను ఆన్,ఆఫ్ చేసే సమయంలో చేతులకు తడి లేకుండా చూసుకోవాలి.చేతులకు గౌజ్‌లు వాడడం వల్ల విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా ఉండవచ్చు.రైతులు ఎప్పుడు వెంట టెస్టర్,పాదాలకు చెప్పులు ఉంచుకుంటే



మంచిది.ఇక మెరుపులతో కూడిన వర్షాలు కురియడం సర్వసాధారణం.ఈ సమయాల్లో తడవకుండా ఉండేందుకు రైతులు చెట్లకిందకు వెళ్లి తల దాచుకుంటారు. ఇలాంటి సమయాల్లో చెట్లపై పిడుగులు పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురుస్తుప్పుడు ఎట్టి పరిస్థితుల్లోనూ చెట్ల కిందకు వెళ్లకూడదు. విద్యుత్ ప్రసరించే వస్తువులు, విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలి.వర్షంలో తడవకుండ ఉండేందుకు ప్లాస్టిక్‌దుస్తులను లేదా రేయిన్‌కోట్లను ధరించాలి.చెట్లు, విద్యుత్ తీగలకు దూరంగా పొలాల గట్లపై ఉండాలి.

### విషపూరిత జీవుల పట్ల నిర్లక్ష్యం తగదు

ప్రస్తుతం విషపూరిత జీవులు విరివిగా పంట పొలాల్లో సంచరిస్తుంటాయి.ముఖ్యంగా పాములు,ఎలుకలను,కప్పలను తినేందుకు బయటతిరుగుతూ,చెట్ల పొదల్లో ఉంటాయి.అలాంటి సమయంలో అప్రమత్తంగా ఉంటూ,ఏదైనా ప్రమాదం సంభవించినప్పుడు నిర్లక్ష్యం వహించకూడదు.ముఖ్యంగా పాము కాటేస్తే ఒంటిపై రెండు లేదా నాలుగు కామా ఆకారపు గుర్తులు పడతాయి.అరగంట లోపు విషం ఒళ్లంత పాకి నాడీ వ్యవస్థపై ప్రభావం చూపిస్తుంది.కళ్లు మూత పడటం,చేతులు,కాళ్లకు తాత్కాలికంగా పక్షవాతం రావడం,మాట ఆగిపోవడం,నాలుకకు రుచి తెలియక పోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.పాము విషాన్ని న్యూరో టాక్సిన్ అంటారు.రక్త పింజర కరిచిన బాగం ఉబ్బి తీవ్రంగా నొప్పి కల్గిస్తుంది. అరగంటలో నోట్లో నుంచి రక్తస్రావం జరుగుతుంది.ఆ విషాన్ని హీమోటాక్సిన్ అంటారు.పాముకాటు వేసిన బాగాన్ని ఎక్కువగా కదిలించకుండా బట్టతో లేదా టవల్‌తొ గట్టిగా కట్టాలి.ఇలా చేయడం వల్ల విషం శరీరంలోకి వ్యాపించదు.కట్టును పది నిమిషాలకు ఒకసారి వదిలి మళ్లీ కడుతూ ఉండాలి.పాము కాటేసిన చోట కొత్త బ్లేడుతో ప్లస్ ఆకారంలో గుర్తు పెట్టి ఒక సెంటిమీటర్ లోపలి వరకు కోయాలి.కాసేపటికి విషంతో కూడిన రక్తం దానంతటట అదేబయటకు వస్తుంది. సాద్యమైనంత తొందరగా సమీపంలోని ఆసుపత్రికి తీసుకువెళితే అక్కడ ఉన్న వైద్యుడితో వెంటనే యాంటి స్నేక్ వీనమ్(ఏఎస్వీ)తీసుకుంటే ప్రాణాపాయం ఉండకపోవచ్చు.నాటు వైధ్యం చేస్తే ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుంది.రాత్రి వేళల్లో పొలం వద్దకు వెళ్లే రైతులు టార్చిలైట్,కర్ర వెంట తీసుకెళ్లాలి.శబ్ధం చేస్తూ నడవాలి..

### మందుల పిచికారీ సమయంలో

పంట పొలాల్లో మందులు పిచికారీ చేసే సమయంలో రైతులు సరైన జాగ్రత్తలు పాటించక పోవడంవలన తరుచూ ప్రమాదాల బారీన పడుతుంటారు.ఎరువులు క్రిమి సంహారక మందులు పిచికారీ చేసేటప్పుడు అజాగ్రత్తగా ఉండటం వలన రైతులు అస్వస్థతకు గురై, ప్రాణాలకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంటుంది.పురుగు మందు పిచికారీ చేసేటప్పుడు చేతులకు గ్లౌస్‌లు,కాళ్లకు రబ్బర్ బూట్లు,ముక్కుకు గుడ్డలను ధరించాలి.పిచికారీ మందులను గ్లౌస్‌వేసుకున్న చేతితో లేదా కర్ర సహాయంతో కలుపుకోవాలి.పురుగుమందులు, ఎరువుల పిచికారీ చల్లడం అయిపోయిన తరువాత చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.ఇంటికి వెళ్లగానే స్నానం చేసిన తర్వాత భోజనం చేయాలి.పురుగు మందులు,ఎరువుల డబ్బాలు వాటిని వెంటనే సర్ఫ్ నీటితో శుభ్రం చేసుకోవాలి.

## రాబోయే ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలి

**- 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డీఎస్పీ**

**కొత్తగూడెం క్రైం, జూలై 16 - ప్రభాతవార్త:**
రాబోయే ఎన్నికల నేపద్యంలో స్టేషన్ పరిధిలోని సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ సూచించారు. కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆదివారం ఆయన సందర్శించారు.





రాబోయే ఎన్నికల నేపద్యంలో రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించాలని, ఎలాంటి అల్లర్లు, గొడవలకు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అదే విదంగా పోలీసులకు కూడా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**-మణుగూరు మున్సిపాలిటీలో పర్యటించిన ప్రభుత్వ విప్ రేగా**

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 16 :**
ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం అని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మున్సిపాలిటీ విఠల్‌రావునగర్, పీకే-1ఇంక్లైన్ సెంటర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని సత్వరమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మణుగూరు మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు ఇచ్చిందన్నారు. అన్ని రకాల అభివృద్ధి పనులు పూర్తి చేసి మున్సిపాలిటీని ఆదర్శంగా తయారు చేస్తామన్నారు.

## ఆరుగురు అకౌంట్స్ అధికారుల బదిలీ

**కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:**
సింగరేణి సంస్థలో పనిచేస్తున్న సీనియర్, జూనియర్ అకౌంట్స్ అధికారులు ఆరుగురిని బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీరాంపూర్ ఏరియాలో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ జయంతి శేషకుమారిని బెల్లంపల్లి రీజియన్‌కు, ఇల్లెందు ఏరియాకు సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ గాజరి సురేష్‌ను కార్పోరేట్‌కు, ఆర్జీ1 ఏరియా సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ సుద్దాల సౌమ్యను బెల్లంపల్లి ఏరియాకు బదిలీ చేశారు. జైపైర్ ఎస్టీపీపీ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టి. హిమవర్షను ఆర్జీ2 ఏరియాకు, ఆర్జీ3 ఏరియా జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ కే. రవిని శ్రీరాంపూర్ ఏరియాకు, ఎస్టీపీపీ జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ టి. కృష్ణవేణిని ఆర్జీ3 ఏరియాకు బదిలీ చేశారు. బదిలీ అయిన వారంతా ఈ నెల 22వ తేదీలోగా జాయిన్ కావాల్సి ఉంది.

## నేడు ప్రజావాణి కార్యక్రమం రద్దు

**కొత్తగూడెం, జూలై 16 - ప్రభాతవార్త:**
సోమవారం బోనాల జాతర పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు కావడంతో ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు డీఆర్వో అశోక్ చక్రవర్తి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం లేనందున ప్రజలు కలెక్టరేట్‌కు రావొద్దని సూచించారు.

## మణుగూరులో వాహన తనిఖీలు

**మణుగూరు, ప్రభాతవార్త, జులై 16 :**



మండల కేంద్రంలో మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఆదివారం వాహన తనిఖీలు నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘవేంద్రరావు పర్యవేక్షణలో సీఐ ముత్యం రమేష్ ఆధ్వర్యంలో ఎస్సై పురుషోత్తం సిబ్బందితో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రధాన కూడళ్లలో మణుగూరుకు వచ్చి వెళ్లే వాహనాలను నిలిపి అన్ని రకాల ధృవీకరణ పత్రాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న వారే నిజమైన ఆప్తులు

-తోటి ఉద్యోగి పిల్లలకు ఆర్థిక సాయం స్ఫూర్తిదాయకం

-ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు



**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఆపదలో ఆదుకున్న వారే నిజమైన ఆప్తులు అన్న మేధావుల మాటలను ఖమ్మం డిపో ఉద్యోగులు నిజం చేశారని, అమ్మా నాన్నలను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఆర్టీసీ ఖమ్మం డిపో ఉద్యోగి దేవమణి పిల్లల కోసం ఖమ్మం డిపో ఉద్యోగులు స్ఫూర్తిదాయకమైన ఆర్థికసాయం చేయడం ఎంతో అభినందనీయమని ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మం బస్ డిపో ఆవరణలో ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిపో ఉద్యోగులందరి సహకారంతో స్టేట్ బ్యాంక్ ఆఫ ఇండియాలో దేవమణి కుమార్తె పేరుమీద రూ.లక్ష ఫిక్సుడ్ చేసి అందుకు సంబంధించిన డిపాజిట్ బాండ్‌ను దివంగత దేవమణి కుమారుడు ప్రణవతేజ్, కుమార్తె అశ్వితలకు ఖమ్మం డిపో మేనేజర్ బి.శ్రీనివాసరావు ఉద్యోగుల అందరి సమక్షంలో అందజేశారు. పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని వారి తాతయ్య కోటయ్య, అమ్మమ్మ నాగరత్నం, బాబాయి శ్రీనివాసరావు, పిన్ని మలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, డిప్యూటీ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ విజయలక్ష్మి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సుబ్బారావు, డ్యూటీ చార్ట్ కంట్రోలర్ ఆకుతోట శ్రీనివాసరావు, కండక్టర్ డ్యూటీ బుకింగ్ ఎడిసి జేవిలు, డ్రైవర్స్ డ్యూటీ బుకింగ్ ఎడిసి మూర్తి, ఆర్టీసీ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ కానిస్టేబుల్ ఉషా, ఉద్యోగుల వెల్ఫేర్ బోర్డు సభ్యుడు దమ్మాలపాటి శ్రీనివాసరావు, ఆర్టీసీ కార్మిక నాయకులు పిట్టల సుధాకర్, గుడిబోయిన శ్రీనివాస్, గుండు మాధవరావు, పగిళ్లపల్లి నర్సింహారావు, కిరణ్, రామకృష్ణ, మహిళా ఉద్యోగులు అనిత, సరిత, భాగ్యలక్ష్మి, బేబీ, లక్ష్మి, కిరణ్మయి, ఆదిలక్ష్మి, శైలజ తదితరులు పాల్గొన్నారు.






## ఆషాడ బోనాల సంబురాల్లో పాల్గొన్న మేయర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
స్థానిక 47, 48వ డివిజన్ బొక్కలగడ్డ ప్రాంతంలో గల శివ దుర్గ మందరింలో ఆషాడ బోనాల మహోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మంత్రి పీఏ రవికిరణ్, 47, 48వ డివిజన్‌ల కార్పొరేటర్లు మాటేటి అరుణ నాగేశ్వరరావు, తోట గోవిందమ్మ రామారావు పాల్గొని పూజలు నిర్వహించి, బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయ విధంగా శివశక్తులతో బోనం ఎత్తుకొని ఆదివారం శోభాయాత్రలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అమ్మవారికి ఆషాడ బోనాల పండుగ మహోత్సవములో పాల్గొని బోనాలు సమర్పించిన 47, 48 డివిజన్ ప్రజలకు, ప్రతి ఒక్క మహిళలకు అమ్మవారి అనుగ్రహము పొంది, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతు బోనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా అతిథులకు శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాటేటి రామారావు, మాటేటి కిరణ్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఆషాడ మాసం చివరి ఆదివారం సందర్భంగా

# అంగరంగ వైభవంగా బోనాల వేడుక





**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
ఆషాడ మాసం చివరి ఆదివారం పురస్కరించుకుని కాలవొడ్డు సమ్మక్క సారక్క ఆర్చి 48వ డివిజన్ కార్పొరేటర్లు తోట రామారావు గోవిందమ్మ దంపతుల కాంప్లెక్స్ నుండి 47వ డివిజన్ కార్పొరేటర్లు మాటేటి అరుణ నాగేశ్వర్ రావు బొక్కలగడ్డలోని శివదుర్గ మందిరం వరకు సుమారు 500 నుంచి 600 వందల మందితో ఈ రెండు డివిజన్‌ల ప్రజలు బోనాలు ఎత్తుకొని అంగరంగ వైభవంగా డప్పు వాయిదాలతో, మేళాతాళ్లతో, డిజె సౌండ్‌తో, శివ శక్తుల నృత్యాలతో అమ్మవారికి ఎంతో ప్రీతమైన నైవేద్యం వండుకుని బోనాలతో ఊరేగించుకుంటూ వచ్చి బొక్కల గడ్డలోని శివ దుర్గ మందిరం నందు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో, సిరి సంపాదలతో ఉండాలని, చల్లగా చూడాలని అమ్మ వారిని వేడుకుంటూ భక్తులు మొక్కులు సమర్పించారు. అనంతరం శివశక్తుల పూజారి గుర్రం పద్మ ఆధ్వర్యంలో శివశక్తుల బృందలతో ఆటపాటలతో బోనాలు తీయడం జరిగింది. తోలంతా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వచ్చిన నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మంత్రి పీఏ చిరుమామిళ్ల రవికిరణ్లతను ఘనంగా శాలువా లతో సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్ర ˆమంలో టౌన్ యువజన విభాగం ప్రధాన కార్య దర్శి మాటేటి కిరణ్‌కుమార్, తోట రమేష్, యశ్వంత్, నజీర్, 47, 48 డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
పిడిఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆదివారం సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ లెనిన్ నగర్ పార్టీ ఆఫీసులో జరిగింది. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ ఖమ్మం జిఇల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ పాల్గొని, మాట్లాడుతూ.. ప్రభుత్వ హాస్టల్స్, గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, వారు సమ్మె చేస్తున్న ఇంతవరకు కేసీఆర్ ప్రభుత్వం స్పందించకపోవడం అన్నది చాలా బాధాకరం అని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు కావస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్న నిర్లక్ష్యంగా ఈ ప్రభుత్వాలు ఉన్నాయన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించని యెడల పిడిఎస్‌యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని కేసీఆర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు సాగర్, ప్రభు, అర్జున్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యం

-సంకల్ప సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవి, డాక్టర్ ఆర్.నారాయణమూర్తి

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**
సమాజంలో ప్రమాదకరంగా మారుతున్న తలసేమియా వ్యాధిని నిర్మూలించడమే లక్ష్యంగా తమ సంస్థ కృషి చేస్తుందని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్, డాక్టర్ ఆర్.నారాయణమూర్తిలు పేర్కొన్నారు. తలసేమియాతో బాధపడుతున్న డోర్నకల్ మండలానికి చెందిన చిన్నారి డి.బాబు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బెంగుళూరులో బోన్ మ్యారో వైద్య చిక్సిత చేయించుకుని, విజయవతం కావడంతో పూర్తి ఆరోగ్యంతో ఆదివారం తిరిగి



ఖమ్మం చేరుకున్నాడు. చిన్నారికి సంస్థ బాధ్యులు, వైద్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రితన్య ఆసుపత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో తలసేమియాపై విస్తృత ప్రచారం చేస్తున్నామన్నారు. వివాహానికి ముందే హెచ్‌బీఏ 2 వైద్య పరీక్షలు చేయించుకోవడంపై అవగాహన కల్పిస్తూన్నామన్నారు. ఇక వ్యాధి సోకిన చిన్నారులకు పూర్తి చికిత్స అందించేందుకు బోన్ మ్యారో వైద్య చిక్సితలు చేయిస్తున్నామన్నారు. ఈ చికిత్సకు సుమారు రూ.15లక్షలు ఖర్చు అవుతుందని, సంస్థ తరపున రూ.3లక్షలకు చేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ సంస్థ ద్వారా ఐదుగురికి ఈ చికిత్స విజయవంతంగా అందించా మన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలతో పాటు తలసేమియా చిన్నారులకు సకాలంలో మందులు, రక్తం అందిస్తున్నామన్నారు. చిన్నారికి స్వాగతం పలికిన వారిలో సంస్థ బాధ్యులు పి.ఉదయ్ భాస్కర్, పి.అనిత, ఎన్.ఉపేందర్ పాల్గొన్నారు.




## అర్ధనగ్న ప్రదర్శన

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :



తమ వేతనాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని తదితర డిమాండ్లతో గ్రామపంచాయతీ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోరుతూ అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు కొడిశాల రాములు, ఎండీ గౌస్, అక్కి నర్సింహారావు, మంగ, రాములు, సదానందం, వెంకటేశ్వర్లు, పాషా తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యూలరైజ్ చేయాలి

**-ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :



కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేయాలని ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఆగస్టు 4న హైద్రాబాద్‌లో కార్మికుల సమస్యలు పరిష్కారం కోసం కార్మిక గర్జన నిర్వహిస్తున్నట్లు పెద్దఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. తొలుత కార్మిక గర్జన ప్రచార పోస్టర్ ఆవిష్కరించారు. జిల్లా నాయకులు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

అశ్వాపురం,జూలై16,ప్రభాతవార్త

ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన చెక్కులను ఆదివారం మండల బీఆర్ఎస్ నాయకులు బాధితుల ఇండ్లవద్దకు వెళ్ళి అందజేశారు.మొండికుంటకు చెందిన జిల్లేపల్లి గోవర్ధనాచారికి 25వేల రూపాయలు,బద్దం మధుసూదన్‌రెడ్డికి 36వేల రూపాయల చెక్కులను అందజేశారు.ఈ కార యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మొండికుంట ఉపసర్పంచ్ మేడవరపు సుధీర్,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గొర్రెముచ్చు వెంకటరమణ,నాయకులు పగడాల వెంకటరాంరెడ్డి పాల్గొన్నారు.



# కార్పెంటర్లను ఇబ్బంది పెడుతున్న ఫారెస్టు అధికారులు

**-మణుగూరు కార్పెంటర్ అసోషియేషన్ నాయకులు**

మణుగూరు, ప్రభాతవార్త, జూలై 16 :



కార్పెంటర్ వృత్తిదారులను ఫారెస్టు అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫర్మిట్ కలప తెచ్చుకుని ఆర్టికల్ తయారు చేసి అమ్ముటకు అనుమతులు కూడా ఇవ్వడం లేదని మణుగూరు మండల కార్పెంటర్ అసోషియేషన్(విశ్వబ్రాహ్మణ సంఘం) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ప్లైవుడ్ షాపుల పేరుతో వ్యాపారం చేసుకునే వారికి అన్ని రకాల అనుమతులు ఇస్తున్నారని తమకు మాత్రం ఎలాంటి అనుమతి ఇవ్వడం లేదన్నారు. కార్పెంటర్ వృత్తి నమ్ముకున్న అనేక మందికి కుటుంబ పోషణ లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 1/70 పేరుతో ఫారెస్టు అధికారులు అనుమతులు ఇవ్వడం లేదని అన్నారు. కొందరూ పక్క రాష్ట్రాల నుండి లోడ్‌లకు లోడ్‌లు తెచ్చుకుని దర్వాజ, కిటికీలు, ఫర్నీచర్ తీసుకువచ్చి వ్యాపారం చేస్తున్నారని అన్నారు. ప్లైవుడ్ వ్యాపారులకు మాత్రం అనుమతులు ఎలా వస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా అధికారులు వృత్తిని నమ్ముకున్న విశ్వబ్రాహ్మణ కుటుంబాలకు, కార్పెంటర్ పనులు చేసుకునే వారికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సింహాద్రి వీరభద్రాచారి, వారధి శ్రీనివాసచారి, తాటికొండ వీరబ్రహ్మాచారి,గుంటముక్కల వెంకటబ్రహ్మాచారి, మామిండ్లపల్లి గోపాలాచారి, కడియాల సాయిబాబాచారి, తంగెళ్లపల్లి నర్సింహాచారి, సురేష్‌లు పాల్గొన్నారు.

# బురదమయంగా మారిన గొందిగూడెం రహదారి

**-రహదారిపై నాటు వేసి నిరసన వ్యక్తంచేసిన గ్రామస్తులు**

అశ్వాపురం,జూలై16,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని ప్రధాన సెంటర్ నుండి గొందిగూడెం వెళ్ళే రహదారి బురదమయంగా మారి గోతుల్లో నీరు నిల్వడంతో బాటసారులు, వాహన చోదకులు నానా అవస్థలు పడుతున్నారు .నడిచేందుకు వీలులేకుండా బురద మడుగును తలపిస్తుండటంతో అటుగావెళ్ళే పాదచారులు ,విద్యార్థులు సర్కస్ ఫీట్లను చేస్తున్నారు. విద్యార్థులు పుస్తకాల బరువుతో ఎక్కడ బ్యాలన్స్ తప్పి కిందపడి పోతామేమోనని జంకుతున్నారు. ఎండాకాలం దుమ్ము,ధూళితో వర్షాకాలం బురదతో ఇబ ్బందులు పడుతున్నామని , ఏడుగ్రామాలను అనుసంధానం చేసే రహదారిని బాగు చేయాలని పలుమార్లు విన్నవించినా ప్రజాప్రతినిధులు,అధికారులు పట్టించు కోకపోవడంతో విసుగుచెందిన కాలువబజార్ ప్రజలు ఆదివారం బురదమయంగా వున్న రహదారిపై వరినాటు వేసి నిరసన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రహదారిని బాగుచేయాలని సమీప ప్రజలు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ ఆర్థిక సాయం

అశ్వాపురం,జూలై16,ప్రభాతవార్త.



మొండికుంటకు చెందిన సోడె వెంకటేశ్వర్లు మనుమరాలు అంజలి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన విషయం తెలుసుకొని ఆదివారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి మృతురాలి దశదిన కర్మలకు ఐదువేల రూపాయలను అందజేశారు. మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,నాయకులు పులసాని రాంరెడ్డి,కూసుకుంట్ల శ్రీనివాసరెడ్డి,సోమ రాజేష్,తునికేసి సురేందర్‌రెడ్డి, కారం శ్రీను,పడిదం శ్రీను,సోయం వెంకన్న,సంగు మహేష్,పాయం సీతారాములు,కొమరం సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పర్యటించిన ప్రభుత్వవిప్ రేగా

పినపాక,జూలై16,ప్రభాతవార్త.



ప్రభుత్వవిప్, పినపాక శాసన సభ్యులు రేగా కాంతారావు ఆదివారం మండలంలో పర్యటించారు. గడ్డంపల్లిలో ఇటీవల మృతిచెందిన కలివేటి ఆదినారాయణ దశదిన కర్మలకు హాజరై, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు.గడ్డంపల్లి గ్రామానికి చెందిన గిరిజన విద్యార్థిని కలివేటి బిందు ఢిల్లీ ఐఐటీలో సీటు సాధిచండంపట్ల రేగా హర్షం వ్యక ్తంచేస్తూ ఆమెను శాలువాతో సన్మానించారు.రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యవల్లే గిరిజన బిడ్డలు విద్యలో రాణిస్తున్నారన్నారు. ఎంపీపీ గుమ్మడి గాంధీ,ప్రభుత్వోపాధ్యాయుడు అనిల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొంగులేటికి పార్టీలో కీలక బాధ్యతలు

**-ఆలయంలో పూజలు నిర్వహించిన అభిమానులు**

పినపాక,జూలై16,ప్రభాతవార్త.

ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించడ ంపట్ల ఆయన అభిమానులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడుముల లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తంచేస్తూ ఆదివారం భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొంగులేటికి కాంగ్రెస్ పార్టీ ప్రచార సహ అధ్యక్షుడిగా కీలక బాధ్యతలు అప్పగించిన అధిష్టానానికి కృతజ్ఞతలు తెలుపుతూ,సమన్వయంతో పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

# ఏజెన్సీలో హక్కుల కోసం గిరిజనేతరులు డిమాండ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం

ఇల్లెందు, ప్రభాతవార్త :

ఏజెన్సీలో హక్కుల కావాలని డిమాండ్ చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని, కొందు బీఆర్ఎస్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీలకు చెందిన నాయకులు వారి స్వార్థం కోసం గిరిజనేతరులను రెచ్చకొడుతున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ అభిప్రాయపడింది. ఇల్లెందు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ఆదివారం జరిగిన ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. అక్రమ ఆస్తులను అక్రమంగా పోడు నరికి సంపాదించుకున్న భూములను కాపాడుకోవడానికి గిరిజన, గిరజనేతురుల మధ్య గ్రామాలలో గొడవలు సృష్టించి లబ్ధి పొందాలని



చూస్తున్నారని తెలపిఆరు. కొందరు భూస్వాములు గిరిజనేతరులను రెచ్చగొట్టి వాళ్ల పార్టీలకు లబ్ధి పొందాలని చూస్తున్నారని అన్నారు. ఐదో షెడ్యూల్ ప్రాంతంలో 1/70 చట్టం అమలులో ఉన్న ప్రాంతంలో గిరిజనేతరులు వలసలు వచ్చి ఇళ్లను నిర్మించుకొని వందల ఎకరాల భూములను ఆక్రమించుకొని తమ ప్రజలతో రాజకీయాలు చేస్తూ తమపై ఆదిపత్యం చేస్తూ తమ చట్టాలను వ్యఇతరేకంగా మాట్లాడటం సరైంది కాదని అన్నారు. వారు చేసే కుటి రాజకీయాలను గిరిజన, గిరిజనేతర ప్రజలు గమనించాలని అన్నారు. ఈనెల 23న ఆదివాసీ ప్రజలతో, విద్యార్థులు, ఉద్యోగ సంఘాలతో పెద్ద ఎత్తున ర్యాలీ చేయాలని నిర్ణయించామని తెలిపారు. సమావేశంలో 8 మంది సర్పంచులు, గ్రామ స్థాయి దొర,పటేళ్లు, ఆదివాసీ సంఘాల జేఏసీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు. జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఈసం నరసింహారావుదొర, తుడుందెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, ఏవీఎస్సీ రాష్ట్ర అధ్యక్షుడు పూనెం శ్రీనివాస్, సువర్ణపాక సత్యనారాయణ, చింతా ఉపేందర్, ఈసాల సురేష్, పూనెం సారయ్య, రాష్ట్ర నాయకులు ముక్తి రాజు, ముక్తి కృష్ణ, ఈసం రాంబాబు, వట్టం కన్నయ్య, ఈసాల రామచంద్రు, ఈసం కృష్ణలు పాల్గొన్నారు.

# క్షేత్ర స్థాయిలో బీజేపీని బలోపేతం చేయాలి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బీజేపీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని ఆ పార్టీ ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు కొల్లి సంజీవరెడ్డి పిలుపునిచ్చారు. ఇల్లెందులో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాబోయే ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా పనిచేయాలని జాతీయ నాయకత్వం పట్టుదలతో ఉందని తెలిపారు. త్వరలో పార్టీలో భారీగా చేరికలు ఉన్నాయని అందుకు రాష్ట్ర నాయకులు రాబోతున్నారని, కలిసికట్టుగా పనిచేసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మావునూరి మాధవ్, ముఖ్య అతిథిగా పాల్గొనగా, నాయకులు మిరియాల వెంకటేశ్వరావు, శాసనాల రామయ్య, దోమల మహేష్, రేవల్ల నాగరాజు, ఎం.శ్రీనివాస్, దన్ను, శివకుమార్ ఖండేల్వాల్, బోడ



సురేందర్‌నాయక్, రాహూల్ మహదేవ్, వంశిదర్‌గౌడ్, సందీప్‌నాయుడు, రవిలోద్, నరసింహారెడ్డి, డాక్టర్ రాంచందర్‌లు పాల్గొన్నారు.

# ముగ్గురు ఎమ్మెల్యేలపై అసమ్మతి మంటలు

ప్రభాతవార్త ప్రతినిది మహబూబాబాద్

బిఆర్ఎస్‌లో అసమ్మతి స్వరాలు రోజురోజుకు పెరుతున్నాయి ప్రస్తుతం ప్రాతినిద్యం వహిస్తున్న ఎమ్మెల్యేలు వద్దు వారిస్థానంలో కొత్తవారికి అవకాశం ఇస్తేనే తాము సహకరిస్తామని లేందటే మరోలా ఉంటుందని అసమ్మతినేతలు గొంతు పెంచారు. అవిషయంను పైస్థాయి నాయకత్వంను స్వయంగా కలిసి చెప్పటం కూడా జరిగింది. ఇంకా జరుగుతూనే ఉంది.ప్రదానంగా డోర్నకల్ ,మహబూబాబాద్ ఇల్లందు నియోజకవర్గాలలో ఈ అలజడి ఉద్రుతంగా ఉంది.వాస్థమైతే పార్టీ విదానాలకు కట్టుబడి ఉండాలి కాని గడపదాటి బహిరంగంగానే తమకు ఈ అభ్యర్థులు వద్దు అని రోడ్డు ఎక్కారు.10 రోజులుగా ఈ అసమ్మతి రాగం వినిస్తున్నా, కెసిఅర్ కెటిఅర్‌లు ఎలాంటి కట్టడి చెయ్యడానికి పూనుకోవడం లేందటెనే క్యాడర్‌లో కొత్త అనుమానాలు వస్తున్నాయి .ఇదే ఉమ్మడి జిల్లాలోని స్టేషన్ ఘన్‌పూర్ విషయంలో కెటిఅర్ సీరియస్ కావడంతో రాజయ్య,శ్రీహరిలు నోరు అదుపులో పెట్టుకుని రోడ్డు ఎక్కడం మానుకున్నారు, ఇదే పార్ములా ఇక్కడ ఎందుకు ప్రయోగించడం లేదు అంటేనే అనుమానాలు. డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఏ గ్రామానికి పోయినా నిలదీస్తున్నారు. కొన్నిచోట్ల గోబ్యాక్ అడ్డగించడం పోలీసులు అరెస్టులు చెయ్యడం జరుతున్నది ఈ నిరసనల వెనుక మంత్రి సత్యవతి ప్రోద్బలం ఉందని అందుకే అమె అనుచరులే గ్రామాల్లో అలజడులు సృష్టిస్తూ అడ్డుగులుతున్నారనేది రెడ్యావర్గీయుల అరోపణలు.ఇంకా ఎన్నిసార్లు నీకే కావాలి మరొకరికి అవకాశం ఇవ్వవా అనే ప్రశ్నలు, ఒకటి రెండు చోట్ల కాంగ్రెస్ వాళ్లు అడ్డు తగిలినా మొత్తంగా మాత్రం బిఅర్ఎస్ వాళ్లె అందులో తనను వ్యతికేకించేవారు అట్లనే మంత్రి మద్దతు దారులే ఈ అల్లర్లు చేస్తున్నారనేది రెడ్యా మద్దతుదారుల రెడ్యా కూడా అదే అంటున్నారు. ఇక మానుకోట



ఎమ్మెల్యేపై కూడా అదే పార్టీ లోని అస్మతి నేతలు తిరుగుబాటు చేసి ఏకంగా మామితోటల్లో న వ గా వే శాలు ఏర్పాటు చేసి ఏమ్మెల్యే శంకర్ నాయక్‌కు టికెట్ ఇవ్వవద్దని ఇస్తే ఓడిపోతాడని మరో కొత్త వ్యక్తికి అవకాశం కల్పించాలని బహిరంగంగానే ప్రకటించారు. అతనికే టికెట్‌ఇస్తే సహకరించమని కూడా కరాకండిగానే చెబుతున్నారు. ఈ అసమ్మతి నేతల వెనుక ఎమ్మెల్సీ తకెళ్లపల్లి రవీందర్‌రావు ఉన్నాడనే ప్రచారం ఉంది. ఎమ్మెల్సీకి నియోజకవర్గంలో బలమైన క్యాడర్ ఉంది.అనేక మంది కీలక నేతలు ప్రజాప్రతినిదులు కౌన్సిలర్లు తన వెంట ఉండటమేగాక ఈ ప్రాంతంపై గట్టి పట్టు ఉన్న నేత కూడా, ఇక ఇల్లందు నియోజకవర్గంలో కూడా అసమ్మతి రాగం బారిగా ఉండటమేగాక నేరుగా అ జిల్లా అద్యక్షుడినే స్వయంగా కలిసి ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్‌ను మార్చి మరొకరికి అవకాశం ఇస్తే గెలుస్తామని లేదంటే ఓటమి చెందటమేనని చెప్పారు.ఇల్లందు నుండి మహబూబాబాద్ జడ్‌పి చైర్మన్ మంత్రి అక్క కూతురు అయిన కుమారి అంగోత్ బిందు కూడా తెరపైకి వచ్చింది తాను కూడా పోటిలో ఉన్నట్లుగానే తన మద్దతు దారులతో ప్రచారం కొనసాగిస్తు న్నారు.ఈ మూడు నియోజకవర్గాల పరిస్థితి అదిష్టానంకు తలనొప్పిగానే కన్పిస్తుంది.పార్టీ ఎవ్వరి పేరు ప్రకటిస్తే వారికోసం



పనిచెయ్యడం అనేది ప్రాంతీయ పార్టీలలో బలంగా ఉంటుంది. కాని ఎందుకో అదుపు తప్పింది.ఎమ్మెల్యేలపై అసమ్మతి ఉంటే నేరుగా నాయకత్వం ముందు చెప్పుకుని పరిష్కరించుకోవాలి, అలా కాకుండా రోడ్డున పడటమే గాకుండా అవినీతిపరుడని భూకబ్జాకోరులని తమ ఎమ్మెల్యేలపైననే అరోపణలు చేస్తుంటే ఇది ప్రతిపక్షాలకు అవకాశం ఇచ్చినట్లు కాదా అంటే అవుననే సమాదానం. ఈ అసమ్మతిని చక్కబెట్టడం కోసం ప్రస్తుతం ఎమ్మెల్యేలు తమ వంతు ప్రయత్నాలను ముమ్మ రం చేస్తున్నప్పటికి మంటలు అరడంలేదు. ఈ ఎమ్మెల్యేల ముందు ఉన్నది ఒక్కటే అసలు ఈ అసమ్మతి ఎక్కడి నుండి వస్తుంది దీనికి కాకరులు ఎవ్వరో గుర్తించి వారితో సంప్రదింపులు చేసి సమస్యను సమసి పోయేటట్లు చూడటం చెయ్యాలి. లేదంటే నేరుగా కెటిఅర్ కెసిఅర్ వద్దకు ఈ అసమ్మతి పంచాయితీని పెట్టి పరిష్కరించుకోవాలి అలా కాకుండా ఇట్లనే సాగితే జనంలో పల్చపడి పోవడం ఖాయం.ఇంకా ఈ అసమ్మతి రోజు రోజుకు పెరుగుతూ అదుపు చెయ్యడం సాద్యం కాదనే స్థాయికి పోవడం కాయం.ఇది ఇలా ఉండగా అసలు అదినేత మదిలో ఎవ్వరి చోటు దక్కుతుందో ప్రస్తుత సిట్టింగ్‌లకు అవకాశం ఇస్తాడో, లేదంటే కొత్త మొఖాలను పరిచెయ్యం చేస్తారో, అంతిమ నిర్ణయం కెసిఅర్‌దే అయినా ఎమ్మెల్యేలపై వివిద రకాల అరోపణలు అది కూడా ప్రతిపక్ష పార్టీల నుండి కాకుండా తమ పార్టీ నుండే ఈలాంటి అరోపణలు రావడం వల్ల పార్టీ డ్యామేజి అయ్యే అవకాశమే ఎక్కుగా కన్పిస్తుంది.






## ఉద్యోగి కుటుంబానికి బీమా చెక్కు అందజేత



ఇల్లెందు, ప్రభాతవార్త :

సింగరేణి ఇల్లెందు ఏరియాలో ఆదివారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమంలో భాగంగా ఎస్‌బీఐ ద్వారా కార్పోరేట్ శాలరీ ఖాతా కలిగిన ఉద్యోగులకు ప్రమాద బీమాను అందిస్తున్నారని తెలిపారు. ఇటీవల ఎస్అండ్‌పీసీలో పనిచేస్తున్న ఉద్యోగి కొప్పుల నగేశ్ ప్రమాదవశాత్తు మరణించడంతో వారి కుటుంబానికి ఎస్‌బీఐ వారు అందజేసిన బీమా చెక్కును జీఎం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి తమ బ్యాంకు ఖాతాను కార్పోరేట్ శాలరీ ఖాతాగా మార్చుకోవాలని, బ్యాంకు అందసిఉ్తన్న ప్రయోజనాలు పొందాలని తెలిపారు. ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ ప్రధాన్ మాట్లాడుతూ జనరల్ ఇన్స్యూరెన్స్, లైఫ్ ఇన్స్యూరెన్స్, యాక్సిడెంట్లు, ఇన్స్యూరెన్స్ కార్పోరేట్ శాలరీ ప్యాకేజ్, మ్యూచువల్ ఫండ్స్, ఇతర పథకాల ప్రయోజనాలను వివరించారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ప్రభాకరరావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, అధికారులు అంజిరెడ్డి, నాగేశ్వరరావు, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్‌లు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన జీఎంకు సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త :

కొత్తగూడెం కార్పోరేట్ కార్యాలయంలో జీఎం ఇఅండ్ఎం ఓసీపి అండ్ సీహెచ్‌పిగా పనిచేసి జూన్ నెలలో ఉద్యోగ విరమణ చేసిన వై.గోపాలకృష్ణను ఆదివారం ఇల్లెందు జీఎం కార్యాలయంలో సన్మానించారు. ఈసందర్భంగా జీఎం జాన్ ఆనంద్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో వివిధ హోదాల్లో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాని కోరారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, ఏరియా ఇంజనీర్ ప్రభాకరరావు, డీజీఎం ఫైనాన్స్ వెంకటరామచంద్ర, డీజీఎం వర్క్‌షాప్ కె.విజయ్‌భాస్కర్, ఎస్ఈ పర్చేజ్ విజయశేఖర్‌బాబు, ఎస్ఈ స్టోర్స్ దిలీప్‌కుమార్, డీజీఎం సర్వే ఆనంద్, అధికారలు బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో తెదేపా సత్తా చూపిస్తాం..

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

రాన్నున ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సత్తా చూపిస్తామని ఆ పార్టీ పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. ఇల్లెందు పట్టణ కొత్త కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని కమీటీల ఏర్పాటు పూర్తయిందని, రానున్న ఎన్నికల్లో తమ పారనఈట బలం, బలగం చూపిస్తామని తెలిపారు. అధ్యక్షుడిగా ఎంపికైన బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పునూతల రాజేందర్‌గౌడ్‌తో పాటు నూతన కార్యవర్గం ప్రమాణస్వీకారం చేసింది. కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ ముద్రగడ వంశీ, నాయకులు అయోరి నాగరాజు, నూక వెంకటేశ్వర్లు, మామిడాల భాస్కర్, గోపాలపురం సురేష్, గోరెంట్ల రామయ్య, పసుపులేటి సత్యనారాయణలు ప్రమాణస్వీకారం చేయగా, గౌరిశెట్టి పురుషోత్తం, చందావత్ రమేష్‌బాబు, కార్ నర్సన్న, కంది రవి, సింగు రమేష్, రత్నాకర్, దాసరి గోపాలకృష్ణబాబు, చింటు, రమేష్‌లు పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం



దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త): తమతో పాటు 10వ తరగతి చదువున్న బాల్య మిత్రుడి కుటుంబానికి స్నేహితులు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. దమ్మపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88లో టెన్త్ చదువుకున్న కందుకూరి రామాచారి(48) ఇటీవల గుండెపోటుతో మరణించారు. కాగా ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం చేయాలనే సంకల్పంతో తోటి స్నేహితులు సేకరించిన రూ.58వేలను స్నేహితుడి భార్య పద్మ, కుమార్తె నీలిమలకు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి అందజేశారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ ఈశ్వరరావు, సీతారాంబాబు, మారేశ్వరావు, కెవి సత్యనారాయణ, ప్రభాకర్‌రావు, విశ్వనాదం, బాలస్వామి, రావుల శ్రీనివాసరావు, నారాయణ, నాగేశ్వరావు, వెంకటేశ్వరావు, సుబ్బారావు, శ్రీనివాసరావు, లక్ష్మణరావు, రాము, శ్రీనివాసచారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎస్సీ సెల్ నియామకాలు



అశ్వారావుపేట అర్బన్, జూలై 16 (ప్రభాతవార్త): కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్, మండల ఎస్సీ సెల్ పదవులకు సంబంధించిన నియామక పత్రాలను ఆదివారం మండల నాయకుల చేతుల మీదుగా అందజేయడం జరిగింది. టిపిసిసి, డిసిసి, జిల్లా అధ్యక్షుల ఆదేశాల మేరకు ఎస్సీ సెల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బూసి పాండురంగ, కందుల వెంకటేశ్వరావు, పాలకుర్తి రవిల చేతుల మీదుగా మహిళలకు చల్లా రమాదేవి, మొద్దు మరియమ్మ, కొలికపోగు వెంకటలక్ష్మీ, నాగలక్ష్మీ, వజ్రమ్మలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బాణోత్ ధంజునాయక్, మొగళ్ళపు చెన్నకేశవరావు, ఎంపిటిసిలు వేముల భారతి, సత్యవరపు తిరుమల, జూపల్లి ప్రమోద్, ప్రతాప్, ఎస్‌కె పాషా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు బ్యాటరీ స్ప్రేయర్స్ పంపిణీ



అశ్వారావుపేట రూరల్, జూలై 16 (ప్రభాతవార్త): గ్రామీణ వ్యవసాయ అభివృద్ధి సంఘం ఆర్ఎడిఎస్ ఆధ్వర్యంలో రైతులకు 50శాతం సబ్సిడీపై బ్యాటరీ స్ప్రేయర్స్‌ను ఆదివారం పంపిణీ చేశారు. స్థానిక రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో మండలంలోని కావిడగుండ్ల, కన్నాయిగూడెం, మల్లాయిగూడెం, బచ్చువారిగూడెం, తిరుమలకుంటలకు చెందిన 23 మంది రైతులకు వీటిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ఎడిఎస్ జిల్లా ప్రాజెక్ట్ ఆఫీసర్ జయరామ్ ప్రసాద్ మాట్లాడుతూ రైతాంగానికి విత్తనాల దగ్గర నుండి వ్యవసాయ పనిముట్ల వరకూ అన్నింటిని 50శాతం సబ్సిడీపై అందిస్తూ రైతు శ్రేయస్సును కోరుకోవడమే ఆర్ఎడిఎస్ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డైరెక్టర్ శివప్రసాద్, శి కుమార్, సిఇఒ సుబ్బారావు, నాగరాజు, మడకం నాగేశ్వరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## 11వ రోజుకు చేరిన జిపి కార్మికుల సమ్మె

అశ్వారావుపేట రూరల్, జూలై 16 (ప్రభాతవార్త): గ్రామ పంచాయతీ కార్మికుల చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరింది. రింగ్‌రోడ్ సెంటర్‌లో మానవహారంగా ఏర్పడిన కార్మికులు తమ నిరసనను తెలిపారు. మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదోన్నతులు కల్పించాలని, పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, మరణించిన కార్మికుని కుటుంబానికి రూ.10లక్షల భీమా సౌకర్యం కల్పించాలని, జీవో 60 ప్రకారం జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## సర్పంచ్‌లకు జిపి కార్మికుల వినతులు



దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త): గ్రామ పంచాయతీ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా 11వ రోజు మండలంలోని 31 గ్రామ పంచాయతీల సర్పంచ్‌లకు ఆదివారం కార్మికులు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. గత 11 రోజులుగా హక్కుల కోసం సమ్మె చేస్తున్న మాకు ప్రజాప్రతినిధులు, ప్రజలు అన్ని వర్గాల కార్మికులు బాసటగా నిలవాలని కోరారు. మా న్యాయమైన హక్కులను ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని ప్రతీ ఒక్క గ్రామ పంచాయతీ నుండి తీర్మానాలు చేసి పై అధికారులకు తెలపాలని సర్పంచ్‌లకు వినతి పత్రాలను అందజేశారు.

## వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆషాడ పూజలు

దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని పట్వారిగూడెం వాసవిక్లబ్ ఆధ్వర్యంలో గ్రామంలో గల ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ఆషాడ మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో అమ్మవారిని పలు రకాల కూరగాలతో అలంకరించగా శాకాంబరి అవతారంలో భక్తులకు అమ్మవారు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పరిటాల నాగ చక్రధర్‌రావు, కార్యదర్శి రాంబాబు, జంగాల రాము, చీమకుర్తి గంగరాజు, వెంకట సత్యం, సేగు శ్రీను, వంకాయల సూరిబాబు, మనోహర్, ఆదిలక్ష్మి, ఈశ్వరి, దివ్యశ్రీ, లక్ష్మి, భారతి, రత్నావతి, శ్యామల, శ్రీదేవి, తేజస్వి, మాధురి తదితరులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణపై ఎమ్మెల్యే మెచ్చా స్పందించాలి

### భూమిని ఖాళీ చేపించాలని డిమాండ్ చేసిన తాటి



దమ్మపేట, జూలై 16 (ప్రభాతవార్త): దమ్మపేటలో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకున్న అంశంపై ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు స్పందించి సదరు భూమిని ఖాళీ చేపించాలని మాజీ ఎమ్మెల్యే, టిపిసిసి ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గాయత్రీనగర్‌లో గల ప్రభుత్వ భూమిని ఎమ్మెల్యే మెచ్చా అనుచరుడు అబ్దుల్ జిన్నా కబ్జా చేసి వేసవి కాలంలో అక్కడ గల డ్రైనేజీని పూడ్చడంత వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో గాయత్రీ నగర ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై స్థానికులు మాజీ ఎమ్మెల్యే తాటికి తెలుపగా ఆదివారం గాయత్రీ నగర్‌ల పర్యటించిన తాటి రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను, సమస్యలను తెలియజేశారు. తాటి మాట్లాడుతూ భూ ఆక్రమణలకు పాల్పడుతున్న వ్యక్తులను ఎమ్మెల్యే చేర తీయవద్దని ఇలాంటి వారిని ప్రోత్సహించొద్దని అన్నారు. ఈ విషయంపై ఎమ్మెల్యే తక్షణం స్పందించి ఆ భూమిని ఖాళీ చేపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి పానుగంటి సత్యం, అత్తులూరి వెంకట రామారావు, పోతినేని వెంకటరావు, మురహరి రాంబాబు, గడ్డిపాటి సత్యం, పసుమర్తి చిన్నబాబు, వెంకట్, సిటి కేబుల్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

అశ్వారావుపేట రూరల్, జూలై 16 (ప్రభాతవార్త): తెలుగుదేశం పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర పేర్కొన్నారు. ఆదివారం వినాయకపురం గ్రామంలో టిడిపి మండల స్థాయి సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో ఎన్నికలలో ఏ విధంగా పనిచేయాలో చర్చించారు. ఈ కార్యక్రమంలో నార్లపాటి శ్రీనివాసరావు, ఉప్పల బ్రహ్మానందరావు, అంకోలు వెంకటేశ్వారావు, రమాదేవి, రమేష్, రహమత్, తుమ్మల నాగేశ్వరావు, శ్రీనివాసరావు, మదార్‌హుస్సేన్ పాల్గొన్నారు.

# అశ్వారావుపేట




## చౌకధరల దుకాణాలకు దరఖాస్తులు

దమ్మపేటరూరల్, జూలై 16 (ప్రభాతవార్త): కొత్తగూడెం రెవిన్యూ డివిజన్ పరిధిలోని చౌకధరల దుకాణాల డీలర్లకు, జిసిసి దుకాణాలకు మండలంలో ఉన్న పలు షాపులకు ప్రభుత్వం ధరఖాస్తులను స్వీకరిస్తుంది. ఇట్టి ధరఖాస్తులు ఈ నెల 18 వతేదీ లోపుగా స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో సమర్పించవలెనని ప్రకటనలో తెలిపారు. వివరాలు పరిశీలిస్తే మండలంలో ఉన్న మారప్పగూడెం, అల్లిపల్లి, నాగుపల్లి, మందలపల్లి, రాచూరుపల్లి, సీతారాంపురం, వడ్లగూడెం, నాచారం గ్రామాలలో చౌకధరల దుకాణాలకు డీలర్ల కొరకు రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఐటిడిఏ పరిధిలో ఉన్న వాటికి ఐటిడిఏ అధికారులు ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. వీటికి షెడ్యూల్ తెగల స్వయం సహాయకసంఘాల సభ్యులనుండి ధరకాస్తులు కోరుచున్నారు. ఈ నెల 18 వతేదీ సాయంత్రం 4గంటల లోపు మాత్రమే ధరఖాస్తులు అందించాలి. సమయం దాటిన తర్వాత ధరఖాస్తులు చెల్లవని ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేయునప్పుడు జతచేయవలసిన పత్రాలు 1.సంఘ సభ్యుల కుల మరియు నివాస ధృవపత్రములు. 2.ఆధార్‌కార్డు జిరాక్స్. 3.సంఘం ఫోటో. 4.సంఘం బ్యాంక్ పాస్ బుక్. 5.గ్రామసంఘం రిజిస్ట్రేషన్ కాపీ. మొదలగున్నవి జతచేయవలసి ఉంటుందని అధికారులు తెలిపారు. ఆసక్తి ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని ఉపాది పొందవలెనని అధికారులు కోరారు.

## అంకమ్మ తల్లికి బోనమెత్తిన మహిళలు



అన్నపురెడ్డిపల్లి, జూలై 16, (ప్రభాతవార్త): వర్షాలు సమృద్ధిగా కురిసి. పాడి పంటలతో ప్రజలు తుల తూగాలని మండల కేంద్రంలోని శ్రీ అంకమ్మతల్లి అమ్మవారికి మహిళలు బోనమెత్తి నైవేద్యం సమర్పించారు. హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపకులు, శ్రీ భ్రమరాంబసమేత శ్రీ మల్లి ఖార్జునస్వామి ఆలయ పునఃనిర్మాణ కర్త మారగాని శ్రీనివాసరావు పర్యవేక్షణలో శ్రీ అంకమ్మ, గోపయ్య, తిరుపతమ్మ తల్లి దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆషాడమాసం చివరి ఆదివారం నాడుకోలాట బృందాలు, శివసత్తుల పూనకాల నడుమ శివాలయం నుండి అంకమ్మతల్లి దేవాలయానికి ఊరేగింపుగాబోనాలతో మహిళలు తరలివచ్చి నైవేద్యాలు సమర్పించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. మాజీ శాసన సభ్యులు తాటి వెంకటేశ్వర్లుతో పాటు పలువురు ప్రజా ప్రతినిదులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## పోరాట ఫలితమే వేతనం పెంపు



అశ్వారావుపేట రూరల్, జూలై 16 (ప్రభాతవార్త): మధ్యాహ్నభోజన కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.2వేల వేతనం సిఐటియు పోరాట ఫలితమే అని కార్మికుల యూనియన్ మండల ఉపాధ్యక్షురాలు నాగదుర్గ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు వండి పెడుతున్న మధ్యాహ్నభోజన కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెనూ చార్జీలు, వేతనాలు పెంచాలని అనేక పోరాటాలు చేయడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం రూ.2వేలు పెంచుతున్నట్లు ప్రకటించిందని అన్నారు. దీంతో పాటు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, యామిని, కనకమ్మ, భాగ్యలత పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షల ఋణమాఫీ

### -ఇచ్చిన హామీలు నెరవేర్చేది కాంగ్రెస్‌నే

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 16

గత 9 సంవత్సరాల పాలనలో ఋణమాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రెండు లక్షలు ఋణమాఫీ సౌకర్యం కల్పిస్తుందని టిపిసిసి సభ్యులు వైరా నియోజకవర్గ నాయకులు దారావత్‌రామ్మూర్తి నాయక్ అన్నారు. సింగరేణి మండలం సీతారాంపురం, కొత్తూరు తండా, మదపల్లి, బస్వాపురం, గాదెపాడు, చింతలపాడు, మొట్లగూడెంగ్రామాలలో ఆదివారం విస్తృతంగా పర్యటించి గడప గడపకు తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజల బంగారు భవిష్యత్ కాంగ్రెస్ పార్టీతోనే ముడిపడి ఉందని కాంగ్రెస్‌పార్టీ మానిఫెస్టోను ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరూ అధైర్యపడవద్దని అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి చరమగీతం పాడి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని





ఏర్పాటుచేసుకుందామని అన్నారు.. ఇందిరమ్మ రాజ్యంలోనే నిజమైన బంగారు తెలంగాణ సాధ్యపడుతుందని ఆశాభావం వ్యక్తం చేసారు. మధ్యతరగతి కుటుంబాలకు పెనుభారంగా మారిన గ్యాస్ సిలిండర్‌ను రూ. 500లకే అందించటతో పాటు వృద్ధులకు రూ. 4వేల ఆసరా పెన్షన్, ఇందిరమ్మ ఇంటికల నిర్మాణం కోసం రూ. 5లక్షల ఆర్థి సహాయం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తు౦దన్నారు. రైతులకు, కౌలు రైతులకు పంటసాయంగా రూ. 15వేలు అందజేయడంతోపాటు గతంలో మాదిరిగా చౌక ధర దుకాణాలలో 9 రకాల వస్తువులను పంపిణీ చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత భద్రునాయక్,మాజీ ఎంపిటిసి గద్దం వెంకటేశ్వర్లు, ఈసం రాములు, కోటి, మాలోతు సక్య, దారావత్‌రాజు, హీరాలాల , బిచ్చు, ఈసాల రాంబాబు, గుండ్ల జగన్నాధం, నాగండ్ల జగన్, బొల్లి పాపారావు, సోషల్ మీడియా కోఆర్డినేటర పవన్ కల్యాణ్, ఉన్నం బుద్దుడు, సిరికొండ రాములు, బుగ్గ సురేందర్, కల్తీ ఆదినారాయణ, సురేందర్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, బుక్యా నాగేశ్వరరావు, సుడిగాలి విష్ణుమూర్తి, దేవీలాల , రమేష్, ఉపేందర్, పగడయ్య, లక్ష్మీనా రాయణ, కోటయ్య, బక్కయ్య

# మండలంలో పర్యటించిన మదన్‌లాల్



వైరా,జులై16,ప్రభాతవార్త:

వైరా మండలం పాలడుగు, గొల్లపూడి, వైరాలో ఆదివారం వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ పర్యటించారు. పాలడుగు గ్రామంలో దళితవాడలో పర్యటించిన మదన్‌లాల్ వారితో ముచ్చటించి కెసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పధకాల గురించి వారికి వివరించారు. అనంతరం గొల్లపూడి గ్రామంలో పర్యటించిన మదన్‌లాల్ పొలిమెట్ల అనసూర్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి అనసూర్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం రిటైర్‌నడ ఉపాధ్యాయుడు గోడపాటి రవికుమార్ మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి రవికుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా గ్రామంలో ఇటీవల మరణించిన మరికొండరిని మదన్‌లాల్ పరామర్శించారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న పలువురిని మదన్‌లాల్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో విలాస్‌సాగర్ వెంకటేశ్వరరావు తండ్రి ఇటీవల మరణించారు. అక్కడికి వెళ్లి వెంకటేశ్వరరావును పరామర్శించారు. పరామర్శించిన వారిలో కొత్తా వెంకటేశ్వరరావు, హన్మకొండ రమేష్, మేడూరి రామారావు, విరుపార్వపు భాస్కర్‌రావు, కోసూరి రామకృష్ణ, గుజ్జర్లపూడి దేవరాజు, కృష్ణారెడినడ, ఓంకార్, నాగరాజు, కారుకొండ బోస్, పలువురు గ్రామ ప్రజలు ఉన్నారు.

# ప్రజాసేవలో బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం ఆదర్శ కృషి

వైరా,జులై16,ప్రభాతవార్త:

గత 8 సంవత్సరాలుగా ప్రతి నెల మూడో ఆదివారం క్రమం తప్పకుండా వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో వైద్యశిబిరం విజయవంతంగా నిర్వహిస్తూ ప్రజాసేవలో బోడేపూడి కళానిలయం సంస్థ ఆదర్శ కృషి చేస్తుందని బోడేపూడి కళానిలయం సంస్థ కార్యదర్శి బొంతు రాంబాబు, ప్రముఖ వైద్యులు చీకటి భారవి అన్నారు. ఆదివారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో జరిగిన వైద్యశిబిరం ఎనిమిది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బొంతు రాంబాబు, డాక్టర్ చీకటి భారవి మాట్లాడుతూ కరోనా లాంటి విపత్తులు సంభవించినప్పుడు కూడా వైద్యశిబిరం వాలంటీర్లు విరామం లేకుండా ప్రజలకు



వైద్యసేవలు అందించారని అన్నారు. వేలాది మంది ప్రజలకు ఎనిమిది సంవత్సరాలుగా షుగర్, బిపి, గ్యాస్, కొలెస్ట్రాల్ తదితర వ్యాధులకు ప్రతి నెల వంద రూపాయలకే నెలకు సరిపడా మందులు, ఉచిత డాక్టర్ సలహాలు అందించడంతో పాటు వివిధ సందర్భాల్లో ఉచిత కంటి కంటి పరీక్షలు, చెవి, ముక్కు, గొంతు సమస్యలు పైన డాక్టర్ల సేవలు అందించడం జరుగుతుందని అన్నారు. వైరా వైద్యశిబిరం స్పూర్తితో ఖమ్మం జిల్లాలో ఐదు కేంద్రాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని వైద్య సేవలు అందించడానికి బోడేపూడి కళానిలయం వైద్యశిబిరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, తోట నాగేశ్వరరావు, బొంతు సమత, మల్లెంపాటి ప్రసాదరావు, గుడిమెట్ల మోహన్‌రావు, మాదినేని రజిని, కంభంపాటి సత్యనారాయణ, ఐలూరి శ్రీనివాసరెడ్డి, శీలం నారాయణరెడ్డి, రేగళ్ల తిరుమలరావు, యనమద్ది రామకృష్ణ, మాదినేని ఉదయ్, యరమల కోటిరెడ్డి, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మంచి నీటి పైప్‌లైన్‌ను పగులగొట్టి వ్యవసాయానికి వినియోగం

### అధికార పార్టీ నాయకుడి ఆగడాలు

వైరా,జులై16,ప్రభాతవార్త:

వైరా మండలం సిరిపురం గ్రామంలో త్రాగునీటి కోసం వేసిన పాత పైప్‌లైన్‌ను అధికార టిఆర్ఎస్ పార్టీ నాయకుడు పాత త్రాగునీటి పైప్‌లైన్‌ను పగులగొట్టి తన వ్యవసాయ పొలానికి త్రాగునీటిని వినియోగించుకోవడం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విషయం తెలుసుకున్న గ్రామ ప్రజలు ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్‌కు, పలు ప్రభుత్వశాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. సిరిపురం సమీపంలో ఉన్న పాత పైప్‌లైన్ ద్వారా అప్పట్లో బోడేపూడి సుజల స్రవంతి త్రాగునీటికి సిరిపురం, పూసలపాడు,



పుణ్యపురం, గౌండ్లపాలెం గ్రామాలకు సరఫరా చేసేందుకు విద్యుత్ మోటార్లు సైతం ఏర్పాటు చేసి త్రాగునీటిని సరఫరా చేసేవారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ నీటిని ఏర్పాటు చేయడం వలన పాత త్రాగునీటి పైప్‌లైన్‌ను గ్రామాల్లో నీటి సమస్యలు వచ్చినప్పుడు వాడుకునే విధంగా దానిని అలానే



కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో అధికార పార్టీ బిఆర్ఎస్ నాయకుడు తన వ్యవసాయ పొలానికి పైప్‌లైన్‌ను పగులగొట్టి పొలంలోకి వేసుకోవడం పట్ల పూర్తిగా ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ త్రాగునీటి పైప్‌లైన్‌ను పగులగొట్టిన బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.




# శాకాంబరీదేవిగా పెద్దమ్మ తల్లి

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 16



ఆషాడమాసం సందర్భంగా కారేపల్లిలో గల పెద్దమ్మ తల్లి ఆలయంలో అమ్మవారు శాకాంబరి దేవిగా ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ నిర్వాహక కమిటి పర్యవేక్షకులు మండెపూడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వివిధ రకాల కూరగాయలు, ఆకు కూరలతో అమ్మవారిని అలంకరించారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భారీ సంఖ్యలో బక్తులు ఆలయానికి విచ్చేయగా ఆలయ పూజారి మల్లికార్జున శర్మ ప్రత్యేక పూజలు చేసిన అనంతరం తీర్ధ ప్రసాదాలు పంపిణీ చేసారు. ఆషాడమాసంలో కొలువు దీరిన పెద్దమ్మ తల్లిని శాకాంబరిగా అలంకరించటంతో పాటు ప్రత్యేక పూజలను నిర్వాహక కమిటి నిర్వహిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయంలో ప్రత్యేక సౌకర్యాలను కల్పించారు.

# పొంగులేటి అభిమానుల సందడి



కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 16

ఖమ్మం మాజీ ఎంపి, కాంగ్రెస్ నాయకులు పొంగులేటి శ్రీనివాసరెడ్డికి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో కీలక బాధ్యతలు అప్పగించిన సందర్భంగా ఆదివారం కాంగ్రెస్ అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ చూపుతున్నారని అన్నారు. నేటి బిఆర్ఎస పాలనలో పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని నాలుగు నెలలు ఓపిక చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందన్నారు. పార్టీ అభిమానులు,కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి పార్టీ ఎన్నికల ప్రణాళికను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకపోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీనునాయక్, సపావట్ నాగులు, సొసైటి డైరక్టర్ హీరాలాల్, మాన్‌సింగ , సుధాకర్, హేమ్లానాయక్, సైదులు, మల్లేష్, ఆలోతు ఈశ్వరీ నందరాజ్,ఆదెర్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు

# కల్వర్టు మరమ్మత్తు చేయరా..?

కారేపల్లి, ప్రభాతవార్త, జూలై 16



ఇల్లందు-ఖమ్మం రహదారి మార్గంలో సీతారాంపురం వద్ద కల్వరు పై లోతైన గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారిందని ఆర్ అండ్ బి శాఖ అధికారులు మరమ్మత్తులు చేయరా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా ఈ మార్గం వద్దే పలు రోడ్డు ప్రమాదాలు జరిగి గాయాలు పాలైన విషయం విదితమే. ఎనో న నెలలుగా మార్గమధ్యంలో అక్కడక్కడా బిటి కొట్టుకుని పోయి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ మార్గంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి నిత్యం ఈ రహదారి మార్గం ద్వారా జిల్లా అధికారులు ప్రయాణాలు కొనసాగిస్తున్నా ఎవరూ పట్టించుకోకపోవడం విస్మయం కలిగిస్తుంది. ప్రమాదాలు జరిగితేనే మరమ్మత్తులు చేస్తారా అనేది స్థానికులు అడుగుతున్నారు ఇప్పటికైనా ఆర్ అండ్ బి శాఖ అధికారులు స్పందించి కొమ్ముగూడెం-సీతారాంపురం మధ్య రహదారి మరమ్మత్తులు పూర్తిచేయాలని స్థానికులు కోరుతున్నారు.

# మండలంలో మట్టా, కొండూరి వేర్వేరు విస్తృత ప్రచారాలు





*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*

తల్లాడ మండలంలో సత్తుపల్లి అసెంబ్లి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలవబోతున్న మట్టా దయానంద్ విజయకుమార్, కొండూరి సుధాకర్‌లు వేర్వేరుగా ఇంటింట కాంగ్రెస్ కరపత్రాలను పంపిణీ చేస్తూ ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఎన్నికలకు ఆరు నెలల వ్యవధి ఉండగా ముందుగానే ఇంటింటా ప్రచార కార్యక్రమాలను ముమ్మరంగా చేపడుతున్నారు. మట్టా దయానంద్ విజయ్‌కుమార్ అన్నారు గూడెం, బిల్లుపాడు, కొత్త వెంకటగిరి గ్రామాల్లో తన అనుచరులతో కలిసి కోలాటాలతో ముందుకు సాగగా, కొండూరు సుధాకర్ మల్లారం ఎస్సీ కాలనీలో ప్రచారం చేపట్టారు. నాయకుల హడా విడి చూస్తే మరో నెలలోనే ఎన్నికలు ఉన్నాయనే హడావిడి కనిపిస్తుంది. ప్రధానంగా కాంగ్రెస్ నుండి దయానంద్ విజయ్‌కుమార్, కొండూరులు వేర్వేరుగా కార్యక్రమాలు రూపొందించుకుని గ్రామాలకు వస్తుండగా స్తబ్దతగా పార్టీలో ఉన్న కార్యకర్తల్లో కొంత ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయి. మొన్నటి వరకు మట్టా దయానంద్ పొంగులేటి అనుచరుడిగా ఉండగా, మారిన పరిస్థితుల నేపథ్యంలో సుధాకర్ ప్రచారాల్లో పాల్గొంటుండగా కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ అనుచరులు ఇరువురి కార్యక్రమాలకు కూడా హాజరవుతున్నారు. ఎన్నికల సమయంలో హై కమాండ్ ఎవరిని నియమించినా తమకు అభ్యంతరం లేదనే లక్ష్యంతో ఉండగా మరి కొంత మందికి నాయకుల కార్యక్రమాలు తలనొప్పిగా మారాయి. ఈ కార్యక్రమాల్లో అన్నారుగూడెం సర్పంచ్ మారెళ్ళ మమత, మారెళ్ళ మల్లిఖార్జునరావు, దుండేటి వీరారెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, వడ్డే రామారావు, తాళ్ళ జోసెఫ్, మీర్జా మైబు, దుగ్గినేని గోపయ్య, దగ్గుల నాగిరెడ్డి, నున్నా సందీప్, కటికి కిరణ్, పొన్నం కృష్ణయ్య, వార్డు సభ్యులు పాల్గొనగా మల్లారంలో తుమ్మలపల్లి రమేష్, ఎర్రి నరసింహారావు, మేడి సీతారాములు, కటికి ప్రసాద్, డి. రవీంద్ర, బలరాం, మాగంటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## సిబ్బంది కొరతతో ఇబ్బందులు పడుతున్న విద్యుత్‌శాఖ



*కల్లూరు, జులై 16, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని నాలుగు విద్యుత్ ఉప కేంద్రాల పరిధిలో సిబ్బంది కొరతతో విద్యుత్ శాఖ సిబ్బంది పనిభారంతో ఇబ్బందులు పడుతున్నారు. కల్లూరు మండల పరిధిలోని కల్లూరు విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల బత్తులపల్లి, కల్లూరు, లోకారం, వాటర్‌గ్రిడ్‌లు ఉండగా వాటి పరిధిలో ఆపరేటర్లు 12 మంది ఉండాల్సి ఉండగా ఆరుగురు మాత్రమే ఉన్నారు. ఎఎల్‌ఎంలు నలుగురు మాత్రమే ఉన్నారు. పెద్దకోరుకొండి ఉపకేంద్రం పరిధిలో ఆపరేటర్లు ముగ్గురు ఉండాల్సింది ఇద్దరే ఉన్నారు. ఎఎల్‌ఎంలు ఐదుగురు ఉండాల్సింది ముగ్గురే ఉన్నారు. ఎస్‌ఎల్‌ఐ పోస్టు ఖాళీగానే ఏళ్ళ తరబడి ఉంది. ఒకరి విధులు మరొకరు నిర్వహించాలంటే కష్టతరంగా మారింది. దీని వలన ఒకరి విధులు మరొకరు నిర్వహించడం వలన పని భారం ఎక్కువై అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పూర్తి స్థాయి సిబ్బందిని నియమించి తమకు అదనపు భారం నుండి విముక్తి కలిగించాలని ఉన్నతాధికారులు, ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## శాఖాంబరి అవతారంలో కోట మైసమ్మ తల్లి

*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*



తల్లాడలోని కోట మైసమ్మ ఆలయంలో ఆషాఢమాసం ఆదివారం శాఖాంబరి అవతారంలో కోట మైసమ్మ తల్లి విగ్రహాన్ని అలంకరించారు. ఉదయం నుండి భక్తులు కూరగాయలతో విగ్రహాన్ని అలంకరించి, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటి నిర్వాహకులు లగడపాటి నెహ్రూ, మాధవి పాల్గొనగా, కె. సతీష్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## కల్లూరు ఎస్సైపై చర్యలు తీసుకోండి

**- సామాజిక కార్యకర్త ఇస్నేపల్లి శ్రీనివాస్**

*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*

కల్లూరు ఎస్సైపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఇస్నేపల్లి శ్రీనివాస్ జిల్లా కలెక్టర్, సిపి, డిజిపి, గవర్నర్‌లకు ఫిర్యాదు చేశారు. తాను తన తల్లి జ్ఞాపకార్థం స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసుకుని యూ ట్యూబ్ ఛానెల్ నిర్వహించుకుంటుండగా కల్లూరు మండలంలో ప్రజా సమస్యలను బయటకు తీయగా కొంత మంది నాయకులు ఎస్సైకు ఫిర్యాదు చేయగా ఆయన ఎలాంటి విచారణ లేకుండా తనపై అవినీతిపరుల మీద పెట్టే కేసులు నమోదు చేసి, ఎస్సై రిమాండ్‌కు తరలించగా సత్తుపల్లి మేజిస్ట్రేట్ ఎఫ్‌ఆర్‌ఐను చూసి మొట్టికాయలు వేసి, ఎఫ్‌ఐఆర్‌ను వెనక్కి పంపారని ఆరోపించారు. తాను కల్లూరు పాఠశాలలో కలప మాయం, చేపల చెరువు వివాదంపై తనకు సంబంధం లేని విషయాల్లో జోడించి 294బి 500, 504 ఆర్‌డబ్ల్యూ సెక్షన్లు పెట్టి నోటీస్ ఇవ్వకుండానే ఎస్సై తెల్లవారుజామున వచ్చి తనను రిమాండ్‌కు పంపించారని ఉన్నతాధికారులు తక్షణమే ఎస్సై పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సత్తుపల్లి డిఎస్ఎస్ అభ్యర్థిగా నారపోగు దీప్తి



*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*

సత్తుపల్లి నియోజకవర్గంలో తమ పార్టీ అభ్యర్థిగా నారపోగు దీప్తిని బరిలో ఉంచుతున్నట్లు దళిత సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తగరం రాంబాబు ప్రకటించారు. ఆదివారం ఆయన తల్లాడలో విలేకర్లతో మాట్లాడుతూ దళితులు, బిసిలు, మైనార్టీలకు సరైన ప్రాతినిథ్యం లేకుండా పోయిందని, వారికి తమ పార్టీ నుండి అధిక ప్రాధాన్యత కల్పించడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా 16 అసెంబ్లి, 2 పార్లమెంట్ స్థానాల్లో బరిలో ఉండటం కోసం అభ్యర్థులను ఎంపిక చేయటం జరిగిందని తెలిపారు. సత్తుపల్లి నియోజవర్గం నుండి అభ్యర్థిగా దీప్తికు మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాసరి శ్రీను, కంటే కేశవ, కొలికపోగు ధర్మరాజు, సుధా రామకృష్ణ పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాలాభివృద్ధి

### ఆదర్శ గ్రామంగా తుమ్మలపల్లి





*మోతె, జులై 16 ప్రభాతవార్త*

పల్లెలు దేశానికి పట్టుకొమ్మలు... పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. అదే కోవకు చెందిన గ్రామంగా మండలంలోని తుమ్మలపల్లి పేరొ ందింది. గ్రామ సర్పంచ్ దాన్ని నిజం చేసి చూపిస్తున్నారు. సర్పంచ్‌గా ఎన్నికైన నాటి నుండి గ్రామంపై మమకారంతో సేవ చేసి ప్రజల్లో జీవితాంతం గుర్తుండిపోయేలా అభివృద్ధి పనులు చేయాలన్నదే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతునా ్నరు. మొక్కవోని దీక్షతో మౌళిక సదుపాయాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ప్రజల్లో గుర్తుండాలంటే గ్రామంలో మనం చేసిన పనులు ప్రజల్లో చైతన్యం కలిగిస్తుందని, ఆ సూత్రాన్నే సదా పాటిస్తున్నాడు. సూర్యాపేట జిల్లా మోతె మండలం తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రమేష్ గ్రామంలో చేపట్టిన అభివృద్ధి పలు గ్రామాల సర్పంచ్‌లకు ఆదర్శంగా నిలిచింది. గ్రామంలో హరితహారం మొదలు సీసీ రోడ్లు, వీధి వీధిన వీధిలైట్లు, చెత్త సేకరణ తదితర అభివృద్ధి కార్యక్రమాలపై అవగాహన ఏర్పర్చుకుని ఏ సమయంలో ఏది చేస్తే బాగుంటుందని ముందుగానే ప్రణాళికలు, సలహాలు తీసుకుంటూ ముందుకు సాగుతున్నారు. గ్రామంలో పచ్చదనం పెరిగి ఆహ్లాదాన్ని పెంచుతుంది. ఇవన్నీ నేను చేసిన పనులు కాదని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలే నాలో చైతన్యాన్ని కలిగించిందని, ఆ చైతన్యమే అభివృద్ధిపై దృష్టిసారించేలా చేసిందని చెబుతున్నారు.

**గ్రామంలో అభివృద్ధిలా...**పాఠశాల ప్రహారీ గోడ, వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు ప్రత్యేకంగా స్తంభాలపై, మూడవ కరెంట్ లైన్, ఏడు టైమర్ సిస్టమ్ ్స, రెండు కిలోమీటర్ల మేర సీసీ రోడ్లు, ఇంటింటికి నీరు వచ్చేలా నల్లాల ఫిట్టింగ్‌లు, చెత్త సేకరణపై ప్రత్యేకంగా శ్రద్ధ కనబరుస్తూ వెంటనే డంపింగ్ యార్డుకు తరలిస్తూ గ్రామాన్ని పారిశుద్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుతున్నారు.

**పొందిన అవార్డులు....**మొదటి విడత పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా 30 రోజుల ప్రణాళికలో గ్రామంలోని కంపచెట్లు, రోడ్డుకిరువైపులా మట్టి పోయించడం, గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి ఆలయం వద్ద ఉన్న 15 కుంటల భూమిని ఆట స్థలంగా మార్చి తదితర కార్యక్రమాలు చేపట్టడంతో 2020 జనవరిలో పల్లె ప్రగతి కార్యక్రమం విజయవంతం చేయడంతో ప్రశంసా పత్రం అప్పటికే అమోయ్‌కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. 2021లో హరితహారం కార్యక్రమం విజయవంతం కావడంతో మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా నేషనల్ అవార్డుల్లో భాగంగా మండల స్థాయిలో పచ్చదనం పరిశుభ్రత విభాగంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. నేషనల్ పంచాయితీరాజ్ అవార్డుల్లో భాగంగా నల్లగొండ జిల్లా స్థాయి అవార్డును మంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు మెమొంటో అందుకున్నారు.

**గ్రామ ప్రజల మన్ననలు....**గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడుపుతూ మండల, జిల్లా స్థాయిలో పేరు తీసుకొస్తూ అభివృద్ధి ఇది అని చూపిస్తున్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున ్న సర్పంచ్‌ను వారు అభినందించి ప్రోత్సహిస్తున్నారు. గ్రామాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని సర్పంచ్ పేర్కొంటున్నారు.

## ఐఐటిలో సీటు సాధించిన అన్నారుగూడెం విద్యార్థిని నవ్య

*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*



మండల పరిధిలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన దారా కృష్ణ, రజని దంపతుల కుమార్తె దారా నవ్య కర్ణాటక రాష్ట్రంలోని ధర్వాడ ఐఐటిలో సీటు సాధించింది. నిరుపేద వ్యవసాయ కుటుంబానికి చెందిన నవ్య ఐఐటిలో సీటు సాధించటం పట్ల గ్రామస్థులు నవ్యను అభినందించారు. మరింత ఉన్నత చదువులు చదివి తమ గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

## బోనాల మొక్కులు చెల్లించుకున్న మహిళలు



*తల్లాడ, జులై 16, ప్రభాతవార్త*

బోనాల పండుగ సందర్భంగా మండల పరిధిలోని నరసింహారావుపేట గ్రామంలో గల మొక్క పోచమ్మ దేవాలయంలో ఆదివారం మహిళలు అధిక సంఖ్యలో హాజరై బోనాలు ఎత్తుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు కేతినేని చలపతిరావు, పట్టణ అధ్యక్షులు జి.వి.ఆర్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లోకి కొనసాగుతున్న వలసలు

**హాలియా:** బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కొనసాగిస్తున్న సంక్షేమ పథకాలకు అకర్షితులై కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్లఓకి వలసలు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాదం సంపత్‌కుమార్, మాజీ అప్కాబ్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డిలు అన్నారు.

# ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు చరమగీతం

**-బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి**



*నేలకొండపల్లి, జూలై 16 (ప్రభాతవార్త):* రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడాలని, ఆసత్తా బిజెపి పార్టీకి మాత్రమే ఉందని బిజెపి కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపలి శ్రీధర్‌రెడ్డి వెల్లడించారు. రాబోయే రోజులలో రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. బిజెపి శ్రేణులు ఉత్సాహంగా పని చేయాలని ఆయన అన్నారు. బిజెపి పార్టీ జాతీయ కమిటి పిలుపు మేరకు ఆదివారం నేలకొండపల్లి గ్రామ సమీపంలోని బౌద్ధస్తూపం వద్ద బిజెపి పార్టీ పాలేరు నియోజకవర్గం స్థాయి ముఖ్య నాయకులు, అన్ని మండలాల బూత్ కమిటి అధ్యక్షులతో 'టిఫిన్ (సద్దుల) బైటక్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంకు బిజెపి శ్రేణులు ఎవ్వరికి వారే భోజనం క్యారేజీలు తెచ్చుకోవడం విశేషం. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కొండపలి శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ భరతమాత పరమ వైభవస్థితి కోసం నిరంతరం శ్రమించే కార్యకర్తల సమూహామే భారతీయ జనతా పార్టీ అని ఆయన చెప్పారు. జనసంఘం కాలం నుండి నేటి బిజెపి వరకు దేశం కోసం, ధర్మం కోసం, నిజాయతీగా, నమ్మిన సిద్దాంతం, సైద్ధాంతిక భూమిక కోసం పని చేసే కార్యకర్తలు పాల్గొనే ఈ సమావేశంలో తాను పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. నేటి రోజులలో ఇతర రాజకీయ పార్టీలు నిర్వహించే సమావేశాలకు చాలా భిన్నంగా బిజెపి శ్రేణుల సమావేశం జరగడం బాగుందన్నారు. ఇప్పటి నుంచి ప్రతి నెల మండల స్థాయిలో సభ్యుల సమావేశం నిర్వహిస్తామని, ఈ సమావేశాలకు స్వచ్ఛందంగా ఎవ్వరికి వారే ఇంటి వద్ద నుంచి భోజనం క్యారేజీలను తెచ్చుకుని సమావేశంలో పాల్గొనాలని ఆయన చెప్పారు. ఇటువంటి ప్రక్రియను అందరు స్వాగతించద గిందని ఆయన అన్నారు. ఈ నెలాఖరులోగా పాలేరు నియోజకవర్గం పరిధిలోని అన్ని పోలింగ్ బూత్ కమిటీల నియామకంను పూర్తి చేసుకోవాలని ఆయన చెప్పారు. మహాజన సంపర్క అభియాన్ కార్యక్రమంలో భాగంగా జూలై 31వ తేదీలోగా సమాజంలో ప్రతిష్టలైన వ్యక్తులను బిజెపి శ్రేణులు స్వయంగా కల్సి ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రభుత్వం గత తొమ్మిదేళ్ళ కాలంలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి చెప్పి వారి మద్దతును కోరాలని ఆయన చెప్పారు. అనంతరం బిజెపి నాయకులు, కార్యకర్తలతో కల్సి ఆయన కబడ్డీ ఆట ఆడారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యుడు తక్కెళ్ళపల్లి నరేంద్రరావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాలరెడ్డి, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్‌గౌడ్, బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటగిరి సుదర్శన్, బిజెపి మైనార్టీ మోర్చా నేలకొండపల్లి మండల కమిటీ అధ్యక్షుడు మొయినుద్దీన్, బిజెపి జిల్లా, వివిధ మండలాల నాయకులు కోటి హనుమంతరావు, బజ్జూరి మల్లారెడ్డి, బొద్దుపల్లి ప్రసాదు, వేగినాటి రాంబాబు, లంకపల్లి సాగర్, కొమరబత్తిన వెంకన్న, బానియా నాయక్, కాసాని ఉదయ్‌కుమార్, గుండె ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.




## జిపి కార్మికుల భిక్షాటన



*నేలకొండపల్లి, జూలై 16 (ప్రభాతవార్త):* గ్రామ పంచాయతీ కార్మికులు అందరినీ పర్మినెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, గ్రామ పంచాయతీ సిబ్బంది అందరికి హెల్త్‌కార్డులు ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికులు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన రిలే నిరవధిక సమ్మె ఆదివారం నాటికి పదకొండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులు ప్రభుత్వ వైఖరికి నిరసనగా గ్రామ వీధులలో తిరుగుతూ భిక్షాటన కార్యక్రమంను నిర్వహించారు. ఈ నిరవధిక సమ్మె, భిక్షాటన కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల గౌరవాధ్యక్షుడు షేక్.రహమతుల్లా, ఉపాధ్యక్షులు ములుగురి వెంకటేశ్వర్లు, కార్యదర్శి పొట్టపింజర బాబు, ప్రధాన కార్యదర్శి జార్జి, కోశాధికారి వాసిపల్లి అనిత, ప్రచార కార్యదర్శి ఎస్‌కే.మస్తాన్, సభ్యులు వంగూరి నాగరాజు, సుధాకర్, వీరబాబు, ఉస్మాన్, మామిడి వెంకటేశ్వర్లు, పగిడికత్తుల శ్రీను, అనూషా, పగిడికత్తుల జానమ్మ పాల్గొన్నారు.

## 21వ రోజుకు పార్టు టైమ్ స్వీపర్‌ల దీక్ష



*నేలకొండపల్లి, జూలై 16 (ప్రభాతవార్త):* తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలం లోని వివిధ ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌లు నేలకొండపల్లి లోని పిఎస్ఆర్ సెంటర్ నందు చేపట్టిన నిరసన నిరాహారదీక్ష ఆదివారం నాటికి 21వ రోజుకు చేరింది. ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న పార్టు టైమ్ స్వీపర్‌లను ఫుల్ టైమ్ స్వీపర్‌లుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.27వేలు ఇవ్వాలని, జీవో నెంబర్ 45 ప్రకారం తొలగించిన స్వీపర్‌లను తిరిగి విధులలోకి తీసుకోవాలని, మృతి చెందిన స్వీపర్‌లకు సంభందించిన కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు నినాదాలు చేస్తూ డిమాండ్ చేసారు. ఈ నిరసన నిరాహారదీక్ష శిభిరంలో ప్రభుత్వ పాఠశాలల పార్టు టైమ్ స్వీపర్‌ల సంఘం జిల్లా అధ్యక్షుడు షేక్.ఇమాంఖాదర్, నాయకులు బి.రాములు, డి.సుబ్బా, ఇ.బాల్య తదితరులు పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో కన్వీనర్ కోటాలో నూరు శాతం సీట్లు భర్తీ

*కోదాడ రూరల్, జూలై 16 (ప్రభాతవార్త)* స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నేడు కేటాయించిన ఇంజనీరింగ్ మొదటి విడత కన్వీనర్ కోటా సీట్లలో 100 శాతం సీట్లు భర్తీ అయినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో కళాశాల మీద ఎవరెన్ని కుట్రలు, దుష్ప్రచారం ఉద్దేశ్యపూర్వకంగా చేసినా వాటిని ఏవీ పరిగణనలోకి తీసుకోకుండా మా కళాశాలపై నమ్మకంతో మొదటి విడతలోనే కళాశాలను ఎంచుకుని నూరు శాతం సీట్లు భర్తీ కావడానికి సహకరించిన విద్యార్థినిలకు, వారి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.

## పోస్ట్ మాస్టర్ నాగయ్యకు ఘన సన్మానం



*కామేపల్లి, జూలై 16 (ప్రభాతవార్త):* గత మూడున్నర దశాబ్దాలుగా పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తూ ప్రజలతో మమేకమై వృత్తికే వన్నె తెచ్చిన కేసగాని నాగయ్య సేవలు అభినందనీయమని ప్రజాప్రతినిధులు,పోస్టల్ అధికారులు, గ్రామస్తులు,జర్నలిస్టులు కొనియాడారు.కామేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ చేసిన సందర్భంగా ఆదివారం అధికారులు, గ్రామస్తులు, పలువురు ప్రముఖులు, అభిమానులు ఘనంగా సన్మానించి సేవలను ప్రశంసించారు.తపాలా శాఖ అందించే వివిధ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళి అమలు పరచారని అన్నారు.నిత్యం పోస్టల్ సేవలో ఉండటంతో ఆయన్ని పోస్ట్ నాగయ్యగా ప్రజల్లో నిలిచిపోయారని అన్నారు.కొత్తలింగాల ఫంక్షన్‌హాల్‌లో ఘనంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమంలో టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్, గ్రామపెద్దలు పోలూరి రామచంద్రయ్య,రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య,సర్పంచ్ జర్పుల రామారావు, అజ్మీర రాందాస్,భాగం రంగారావు,భాగం రామారావు, అజ్మీర రాజు,వైస్ ఎంపిపి అజ్మీర విజయలక్ష్మీ,భూక్యా లాలునాయక్,ఉపాధ్యాయుడు ఆంగోత్ రమేష్,పేరసాని సందీప్,యూనియన్ బాధ్యులు కొంగర మహేందర్, పుచ్చకాయల వెంకటేశ్వర్లు, డాక్టర్ ప్రసాద్, తపాలా శాఖ సిబ్బంది,సొసైటి కార్యదర్శి గాదె నాగయ్య,గండు సాగర్,సాయి,బుట్టి ప్రభాకర్,కుటుంబ సభ్యులు,బంధువులు,సీనియర్ జర్నలిస్టులు కోటగిరి రాము,సిహెచ్ శ్రీనివాస్,చిలుముల రమేష్ తదితరులు పాల్గొని నాగయ్యను సన్మానించి వారి సేవలను కొనియాడారు.

## గ్రామ ప్రజల ఆర్థిక సహాయం

*అనంతగిరి, జూలై 16 (ప్రభాతవార్త)* వాయిలసింగారం గ్రామానికి చెందిన శీలం ఏడుకొండలు ఇటీవల కామెర్లు, కిడ్నీ డయాలసిస్ వ్యాధితో బాధపడుతుండగా గ్రామ ప్రజలు అందరూ కలిసి అందించిన సహకారంతో వసూలు అయిన రూ. 50, 470లను గ్రామ పెద్దలు శీలం ఏడుకొండలు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చందూరు వెంకటేశ్వర్లు, వెంపటి వెంకటేశ్వరరావు, గడ్డ రఘు, బుర్రా చిన్న వెంకన్న, కొల్లు సుబ్బారావు, గద్దె రామారావు, శ్రీను, తుంగం రామాంజనేయులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతను పాటిద్దాం...వ్యాధులను తరిమేద్దాం



*కామేపల్లి, జూలై 16 (ప్రభాతవార్త):* ప్రతి ఒక్కరు తమ పరిసరాలను వర్షాకాలం దృష్ట్యా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సర్పంచ్ లూసీ కోరారు.కామేపల్లి మండలంముచ్చర్ల గ్రామంలో రహదారులకు ఇరువైపులా, స్మశాన వాటికలో పిచ్చి మొక్కల నివారణకు గడ్డి మందును ఆదివారం పిచికారి చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు పరిశుభ్రతే మూలం అన్నారు.ఆరోగ్యంగా ఉందాం...అభివృద్ధి పథంలో పయనిద్దామని అన్నారు.పరిశుభ్రతను పాటిద్దాం...వ్యాధులను తరిమివేయాలని కోరారు.పంచాయతీలో పరిసరాల పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలను చేపట్టిన్నట్లు తెలిపారు.పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించాలన్నారు.

## ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలి

*అనంతగిరి, జూలై 16 (ప్రభాతవార్త* ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఎంపిపి చందూరు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని త్రిపురవరం గ్రామశాఖ బిఆర్ఎస్ సమావేశాన్ని ఆదివారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతం చేయాలన్నారు. అదే విధంగా తెలంగాణ ప్రభుత్వం అదిస్తున్న నాణ్యమైన ఉచిత విద్యుత్‌పై కాంగ్రెస్ నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న మోసపూరిత హామీలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలన్నారు. గ్రామంలో ప్రతి వార్డుకు ముగ్గురు ఇంచార్జిలను నియమించాలన్నారు. గ్రామశాఖ అధ్యక్షుడు చందూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మట్టపల్లి పుల్లయ్యగౌడ్, ఎంపిటిసి కొత్త జానకి నారాయణరెడ్డి, గొట్టముక్కల వీరారెడ్డి, మాజీ సర్పంచ్ పాపిరెడ్డి, మామిడి నర్సింహారావు, పట్టాల శ్రీనివాసరెడ్డి, వెంపటి రాము, పిచ్చుకల కోటయ్య, శ్రీను, పులి వీరేష్, సైదా పాల్గొన్నారు.

# భద్రాద్రి రామయ్య సేవలో కలెక్టర్ అనుదీప్



వారి మెమెంటోను బహూకరించారు.

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని కలెక్టర్ అనుదీప్ ఐఏఎస్ కుటుంబసమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా కలెక్టర్ అనుదీప్ దంపతులు అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యనిర్వాహణాధికారి ఎల్.రమాదేవి శాలువాలతో సత్కరించి శ్రీస్వామి వారి మెమెంటోను బహూకరించారు.



## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్

పాల్వంచ, జులై 16 – ప్రభాతవార్త:
పాల్వంచ మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామాల మధ్యలో వెలిసిన శ్రీశ్రీ పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయాన్ని ఆదివారం జిల్లా మాజీ కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ కుటుంబ సమేతంగా దర్శించుకొని పూజలు చేశారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల బదిలీల్లో భాగంగా ఆయన హైదరాబాద్ కలెక్టర్‌గా బదిలీపై వెళ్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీర సభ్యులు కలెక్టర్ దంపతులకు ఘన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక గోత్రనామార్చన పూజలు చేశారు. ఆలయ ఈవో రజనీకుమారి ఆధ్వర్యంలో కలెక్టర్ దంపతులకు అమ్మవారి శేషవస్త్ర ప్రసాదం అందించారు.

## జనం మెచ్చిన కలెక్టర్ అనుదీప్

కొత్తగూడెం, జులై 16 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం ఏజెన్సీ జిల్లాలో పేదల వర్గాల అభ్యున్నతి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం శ్రమించి జనం మెచ్చిన కలెక్టర్‌గా అనుదీప్ ఉత్తమ సేవలు అందించారని, ఆయన సేవలు భవిష్యత్తులో జిల్లాకు ఉపయోగపడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా పేర్కొన్నారు. అడిషనల్ కలెక్టర్‌గా తొలిసారి భద్రాద్రి జిల్లా నుంచి బాధ్యతలు చేపట్టి జిల్లా కలెక్టర్‌గా పదోన్నతిపై రెండేళ్లపాటు విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆదివారం కలెక్టర్ అనుదీప్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేదలకు గృహ వసతి, పోడు భూముల సమస్య, ప్రాజెక్టుల నిర్వాసితుల సమస్య వాటిపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని అన్నారు. మరిన్ని పదోన్నతులు సాధించి భవిష్యత్తులో భద్రాద్రి జిల్లాకు మరిన్ని సేవలు అందించాలని కోరారు.

# జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -సమ్మెకు మద్దతు తెలిపిన మాజీ ఎమ్మెల్యే పాయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
బూర్గంపహాడ్ మండలంలోని సారపాకలో గ్రామపంచాయతీ సిబ్బంది రాష్ట్ర వ్యాప్త సమ్మె కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని, కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ వారికి అండగా ఉంటామని, అవసరమైతే కాంగ్రెస్ పార్టీ తరుపున పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను తమ భుజాలపై వేసుకుని రాబోయే రోజుల్లో సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ ఈ అహంకార కేసీఆర్ ప్రభుత్వాన్ని న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని సమ్మెకు మద్దతు తెలియజేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గంపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహ్మద్‌ఖాన్, ఐఎన్‌టీయూసీ నాయకులు మారం వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు కణితి కృష్ణ, మాజీ జడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ, కాటబోయిన నాగేశ్వరరావు, నియోజకవర్గ యువజన అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ సొసైటీ చైర్మన్ పోతురెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, కాటం వెంకట్‌రాంరెడ్డి, బిజ్జం వెంకటేశ్వర్‌రెడ్డి, మైనార్టీ మండల అధ్యక్షుడు మహబూబ్‌అలీ పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల అడ్మిషన్‌లలో ఆదిమ జాతి విద్యార్థులకు అన్యాయం



చర్ల, ప్రభాతవార్త :
చర్ల మండలం సుబ్బంపేట గ్రామంలో కణితి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ .. జిల్లాలో ఉన్నటువంటి ఏకలవ్య ఇంగ్లీష్ మీడియాం స్కూల్‌లో ఆదివాసీ విద్యార్థులందరికి ప్రవేశ అడ్మీషన్‌లు కల్పించడం లేదని ఆరోపించారు. ఆన్‌లైన్ సిస్టం ద్వారా ధరఖాస్తులు రాష్ట్ర మొత్తం అవకాశం కల్పించడం మూలంగా పట్టణ ప్రాంత విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ కనబరిచి సీట్లు పొందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఏజెన్సీలో ఆదివాసీ విద్యార్థులను వెనుకబాటు తనాన్ని గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏజెన్సీ ప్రాంతంలో ఏకలవ్య పాఠశాలలు నెలకొల్పితే కనీసం స్థానిక విద్యార్థులకు కూడా సీట్ల దక్కే అవకాశం లేదని విమర్శించారు. చర్ల, దుమ్ముగూడెం, కారేపల్లి, గుండాల మండలాల్లో ఉన్న ఏకలవ్య స్కూల్‌లో స్థానిక ఆదివాసీ విద్యార్థులకు సీట్లు దొరకడం లేదని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో స్కూల్స్ ఏర్పాటు చేస్తే ఆదివాసీ విద్యార్థుల భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా ఉంటుందని భావించిన విద్యార్థుల తల్లిదండ్రుల ఆశలు నిరాశగానే మిగిలాయని అన్నారు. శ్యామల బాబురావు కణితి నాగేశ్వరరావు, కాక రాంబాబు, కాక సురేష్, కాక రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పాలకుల నిర్లక్ష్యం వల్లనే గ్రామాలలో విష జ్వరాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం పాలకుల నిర్లక్ష్యం వల్లనే రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బూర్గంపహాడ్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, బూర్గంపహాడ్ పాల్వంచ సబ్ కార్యదర్శి జక్కుల రాంబాబు అన్నారు. గత 11 రోజులుగా సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ వర్కర్లపై రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో గ్రామీణ ప్రాంతాలలో ఎక్కడపడితే అక్కడ చెత్తా చెదారం, వ్యర్థపదార్థాలు పేరుకుపోయి విషపురుగుల, దోమలు తయారై ప్రజలు, విద్యార్థులు, వృద్ధులు, అనేక ఇబ్బందులు పడుతున్నారని వారన్నారు. గత 11 రోజులుగా కాలువలు శుభ్రపరిచే పరిస్థితి లేదని, రోడ్ల శుభ్రపరిచే పరిస్థితి లేదని, బ్లీచింగ్ కొట్టే పరిస్థితి లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని గ్రామపంచాయతీ వర్కర్లతో చర్యలు జరిపి వారి సమ్మెను విరమింపచేసి గ్రామీణ ప్రాంతాలలో ఉండే ప్రజలను ఆదుకోవాలని వారన్నారు. కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ నాయకులు వై.ఎస్.రెడ్డి, బర్ల రామకృష్ణ పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా రాంబాబు

### - ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని జేసీ వెంకటేశ్వర్లు ఆదేశం

కొత్తగూడెం, జులై 16 – ప్రభాతవార్త:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్‌గా రాంబాబు బాధ్యతలు చేపట్టనున్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌గా ఉన్న కర్నాటి వెంకటేశ్వర్లును ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఆయన స్థానంలో రానున్న రాంబాబు ప్రస్తుతం నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్‌గా ఆయన పనిచేస్తున్నారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఏరియాకు చెందిన రాంబాబు సుధీర్ఘ కాలంగా రెవెన్యూ శాఖలో పనిచేసునతన్నారు. ఏజెన్సీ ఏరియా చట్టాలపై ఆయనకు సమగ్ర అవగాహన ఉంది. కొత్తగూడెం జిల్లాలో ప్రజల ఆకాంక్షల ప్రకారం పనిచేసి ప్రజల అభిమానం పొందడం కోసం పనిచేస్తానని నూతన అదనపు కలెక్టర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో సేవ చేయడం తనకు ఎంతో ఇష్టమని, తనపై నమ్మకంతో జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసే బాధ్యత అప్పగించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రెవెన్యూ శాఖలో అంచెలంచెలుగా ఎదిగిన ఆయన సమర్థవంతమైన అధికారిగా పేరుగాంచారు. మహబూబాబాద్ – ఆసిఫాబాద్ జిల్లాల జేసీగా కూడా ఆయన గతంలో పనిచేశారు. జేసీ హోదాలో అశ్వారావుపేట రిటర్నింగ్ అధికారిగా కూడా ఆయనర బాధ్యతలు నిర్వహించనున్నారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో
పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో
అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా
ఖమ్మం సిటీ బ్యూరో, క్రైం, కలెక్టరేట్,
వైద్య విభాగం, అగ్రికల్చర్, కల్చరల్,
రఘునాధపాలెం, కొణిజర్ల
సంప్రదించాల్సిన చిరునామా
జె.వెంకటరత్నం రీజినల్ మేనేజర్ సెల్ : 8008003364
ఇ.వెంకటనర్సయ్య చీఫ్ బ్యూరో సెల్ : 90591 02555